




# విజయభాను








విశాఖపట్నం, గురువారం 15-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 56 పేజీలు : 8 వెల : 1 రూపాయి


రాష్ట్రానికి అన్యాయం చేసిందనే కేంద్రంతో

# తెగతెంపులు

**నిబద్ధతతో పనిచేయడం ద్వారా అభివృద్ధి సాధ్యం**

**ఆశా వర్కర్లకు ప్రభుత్వం అండ**

**జాతి మనుగడ కోసం భాజపాను చిత్తుగా ఓడించాలి**

**జాతీయ స్థాయిలో కూటమిని ఏర్పాటు చేస్తున్నా**

**ఆశా వర్కర్ల ఆత్మీయ సమావేశంలో సీఎం బాబు**



విజయవాడ: రాష్ట్రానికి సహాయ నిరాకరణ చేసినందునే కేంద్రంతో తెగదెంపులు చేసుకున్నామని ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వేదికగా నిర్వహించిన ఆశా వర్కర్ల ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. కష్టపడి పనిచేసే ఆశా కార్యకర్తలు రూ.8,600 వరకు సంపాందిచుకోవచ్చని చెప్పారు. రాష్ట్రం నలుమూలలా ఇంటింటికీ వెళ్లి వైద్య సేవలు అందిస్తున్న ఆశాలను సీఎం అభినందించారు. గౌరవ వేతనాన్ని కేవలం రూ. 6వేలకు పరిమితం చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆశాలు అండగా ఉంటే.. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఆశాలను ఆదుకునేందుకు మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తామని సీఎం వివరించారు. నిబద్ధతతో పనిచేయడం ద్వారా క్షేత్రస్థాయిలో మాతాశిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి పూనం మాలకొండయ్య అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ వేతనం ఇస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అంతకుముందు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించి వైద్య సేవలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. జాతి మనుగడ కోసం భాజపాను చిత్తుగా ఓడించాలి. రాష్ట్రానికి తరువాయి 2లో..

మారుతున్న ప్రజా జీవితానికి ముఖ్యమైనది

# సాంకేతికత

- పెట్టుబడులకు భారత్ ఇష్టమైన గమ్యస్థానం
- ఫిన్‌టెక్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నాం
- సింగపూర్ సదస్సులో ప్రధాని మోదీ



సింగపూర్: పెట్టుబడులకు భారత్ ఇష్టమైన గమ్యంగా మారుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఫైనాన్షియల్ టెక్నాలజీపై సింగపూర్ వేదికగా అతిపెద్ద కార్యక్రమం జరుగుతోంది. గురువారం సింగపూర్ చేరుకున్న ప్రధాని మోదీ ఈ ఫిన్‌టెక్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ ఆర్థికంగా, సాంకేతికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతోందన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం భారత్‌లో పాలనా విధానాలు, ప్రజా సేవల పంపిణీని మార్చేసింది. అంతేగాక సృజనాత్మకత, అవకాశాలను పెంచింది. మారుతున్న సరికొత్త ప్రపంచంలో టెక్నాలజీ అంటే పోటీతత్వంగా వర్ణిస్తున్నాం. ప్రజల జీవితాలను మార్చేందుకు సాంకేతికత ఎన్నో అవకాశాలను సృష్టిస్తోంది. బలహీన వర్గాలకు కూడా సాధికారత కల్పిస్తోంది అని మోదీ అన్నారు. భారత్‌లో ఆర్థిక సేవలు అందరికీ సమానంగా అందుతున్నాయని, కేవలం కొన్ని సంవత్సరాల్లోనే 120కోట్ల మందికి పైగా ప్రజలకు బయోమెట్రిక్ గుర్తింపును కల్పించామని మోదీ తెలిపారు.

భారత్ విభిన్న పరిస్థితులు, సవాళ్లతో కూడిన దేశం. అందువల్ల మా విధానాలు కూడా విభిన్నంగా ఉండాలి. దేశంలో చెల్లింపు సేవలు అందరికీ ఉపయోగపడేలా ఉన్నాయి అందుకే డిజిటైజేషన్‌లో భారత్ విజయం సాధించింది అని మోదీ చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా అపిక్స్(అప్లికేషన్ ప్రొగ్రామింగ్ ఇంటర్‌ఫేస్ ఎక్స్ఛేంజ్)ను సింగపూర్ ఉప ప్రధాని షన్ముగరత్నంతో కలిసి మోదీ ప్రారంభించారు. ఈ అపిక్స్‌తో దేశీయ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక సంస్థలతో సులువుగా అనుసంధానం చేసుకోవచ్చని మోదీ తెలిపారు. 2016 నుంచి ఈ ఫిన్‌టెక్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తరువాయి 2లో..

జీఎస్ఎల్వీ మార్క్ 3 డీ2

# ప్రయోగం సక్సెస్

**ఇస్రో మరో ప్రతిష్ఠాత్మక ప్రయోగం**



శ్రీహరికోట : భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి బుధవారం సాయంత్రం జీఎస్ఎల్వీ మార్క్3 డీ2ను ప్రయోగించారు. ముందస్తుగా నిర్ణయించిన సమయం ప్రకారమే సాయంత్రం 5.08 గంటలకు జీఎస్ఎల్వీ-మార్క్3 డీ2 వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. కౌంట్‌డౌన్ ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం 2.50 గంటలకు ప్రారంభమైంది. తరువాయి 2లో..

# నేనున్నాను.. ప్రజలకు భరోసా..




పార్వతీపురం: రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగిస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తుతూ.. ప్రజలకు నేనున్నానంటూ భరోసానిచ్చేందుకు ఏపీ ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర విజయనగరం జిల్లాలో విజయవంతగా కొనసాగుతోంది. బుధవారం ఉదయం జననేత పార్వతీపురం నియోజకవర్గంలోని తామరఖండి శివారు నుంచి పాదయాత్ర ప్రారంభించారు. వైఎస్ జగన్ పాదయాత్ర సాగుతున్న మార్గంలో పండుగ వాతావరణం నెలకొంది. జననేత రాక కోసం ప్రజలు వేచిచూస్తున్నారు.

హత్యాయత్నం జరిగిన తరువాత జననేత ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకోవాలనే కోరికతో తామరఖండి కళాశాల తరువాయి 2లో..

# దూసుకొస్తున్న ‘గజ’

- దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడుకు భారీ వర్ష సూచన
- నేడు పంబన్-కడలూరు మధ్య తీరం దాటే అవకాశం
- అప్రమత్తమైన ఏపీ, తమిళనాడు అధికారులు



చెన్నై: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న గజ తుపాను మరో 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారనుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం ఇది చెన్నైకి తూర్పున 570 కిలోమీటర్లు, నాగపట్నానికి ఈశాన్యంగా 670 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. తుపాను తరువాయి 2లో..

# అందుబాటులోకి జిప్‌మెర్ వైద్య సేవలు

**15 నెలలో జిప్‌మేర్ బ్రాంచి కార్యాలయం పూర్తిచేస్తా .. మంత్రి మల్లాడి**

**ఘనంగా ఓల్డేజ్ హోం వార్షికోత్సవం**



యానాం: కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో జిప్‌మేర్ వైద్యసేవలు యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభమయ్యాయి బుధవారం ఉదయం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పుదుచ్చేరి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు జిప్‌మేర్ వైద్యసేవలను జిప్‌మేర్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వివేకనందం ఆధ్వర్యంలో తొమ్మిది మంది వైద్యుల సమక్షంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 7.30 గంటల నుండి ప్రారంభమైన ఈ వైద్య సేవలు మధ్యాహ్నం 1 గంట వరకు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మల్లాడి క్రిష్ణారావు మాట్లాడుతూ యానాం, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో 2012లో యానాంలోని జిప్‌మేర్ బ్రాంచి కార్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళానన్నారు. 36 సార్లు ప్రస్తుత కేంద్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రిని కలిసి జిప్‌మేర్ బ్రాంచి కార్యాలయం ఏర్పాటుకు అనుమతుల ఇవ్వాలని వినతిపత్రం సమర్పించానన్నారు. యానాం జనాభా ఎంత తరువాయి 7లో..




# పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

**ఎమ్మెల్యే మీసాల గీత**



విజయనగరం : పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. బుధవారం విజయ నగరం పట్టణ పరిధిలోని 7, 35వ వార్డుల్లో నగరదర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రతీ సామాజికవర్గం సంతోషంగా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయన్నారు. ప్రతిపక్షాలతో అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. పేద, బలహీన, రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని, వారికి సంక్షేమ పథకాలు అందించి ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా తాము ముందుకు సాగుతున్నామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని అన్నారు. అన్ని వర్గాలకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి ఎన్నో సంక్షేమ ఫలాలు అందజేస్తున్నా మన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ పరి పాలనలో అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియ జేస్తూ ఇంకా ఏమైనా సమస్యలు వుంటే వాటిని తెలుసుకుని పరిష్కరించేందుకు వార్డుదర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కనకల మురళీ, తెలుగుయువత అధ్యక్షుడు కర్రోతు వెంకటనర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎన్.ఎం. రాజు, బలివాడ అప్పారావు, 7వ వార్డు అధ్యక్షుడు పూర్ణా, 35వ వార్డు అధ్యక్షుడు కుమార్, ఎస్.కె.ఎం. భాషా, తోలాపి మోహనరావు, కండువ ప్రకాష్, ఇప్పిలి అప్పలకొండ, సురేంద్ర, కుటుంబరావు, గొల్లకోటి శివ తదితరులు పాల్గొన్నారు.

## గురుప్రసాద్‌కు ప్రతిష్టాత్మక
# రోటరీక్లబ్ పురస్కారం



విజయనగరం: గత 15 సంవత్సరాలుగా తెలుగు సాహిత్యం, తెలుగుభాషా పరిరక్షణ కోసం నిర్విరామంగా కృషిచేస్తున్నందులకు సము ద్రాల గురుప్రసాద్‌కు ప్రతిష్టాత్మక రోటర్లీక్లబ్ పురస్కారం లభించింది. రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట పురస్కారంతో పాటు విద్యార్థులలో భాషపట్ల అవగాహన కల్పిస్తున్నందుకు రోటరీ క్లబ్ గవర్నర్ జి.విశ్వనాథ్, అసిస్టెంట్ గవర్నర్ ఆనంద్ అగ ర్వాల్ అధ్యక్షులు డాక్టర్ మంచు కుమార స్వామి, కార్యదర్శి నిర్మల్‌కుమార్ జైన్, వొకేషనల్ సర్వీసెస్ డైరక్టర్ ప్రవీణ్‌కుమార్ అంచాలియా పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ గవర్నర్ ఆర్ కె జైన్, కమ్యూనిటీ సర్వీసెస్ డైరక్టర్ ఎం అనిల్‌కుమార్ తదితరులు పాల్గొ న్నారు. గురుప్రసాద్‌కు అవార్డు రావడం పట్ల తెలుగు భాషా పరిరక్షణ సమితి ప్రధాన కార్య దర్శి డాక్టర్ జక్కు రామకృష్ణ, ఉపాధ్యక్షులు వెల మల శ్రీనివాసరావు, ప్రముఖ సాహితీవేత్త కాగు పాటి లక్ష్మీకిరణం హర్షం వ్యక్తం చేశారు.



**విశాఖ సిటీ పోలీసు, హెూం గార్డ్స్ ఫుట్‌బాల్ టీం మరియు జీఆర్ఎం మెమోరియల్ ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ డివి రెడ్డి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ఇందిరా ప్రియదర్శిని మునిసిపల్ స్టేడియంలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు తైనాల విజయకుమార్, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి హాజరై టోర్నీని ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని వారందరికీ విజయ శుభాభినందనలు తెలిపారు.**

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



విజయనగరం: చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని తోటపాలెం సాయి తనూస్ వెంకట భవాని మెమోరియల్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పండిత నెహ్రూ పుట్టినరోజు, నీ ప్రేమ కోరే చిన్నా రులు, తెలుగుభాష గొప్ప తనం తదితర సినీ గీతాలకు, అన్న మయ్య కీర్తనలకు చిన్నా రులు చిన్మయి, హర్షిత, కళ్యాణి, వంశీ, చరణ్, సాయి నిఖిత, సునందిత, సూర్య, మోక్ష తది తరులు చక్కగా నృత్యం గావిం చారు. అనంతరం చిన్నారులకు ఎలయన్స్‌క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ రాధ బహుమతులును ప్రదానం గావించారు.

## జాతీయ గ్రంథాలయోత్సవాల సందర్భంగా
# విద్యార్థులతో ర్యాలీ



విజయనగరం : జాతీయ గ్రంథాలయోత్సవాల సందర్భంగా విజయనగరం కోట నుండి బాలలతో, విద్యార్థులతో ర్యాలీ నిర్వ హిస్తున్న దృశ్యం. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీ, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ జె.వెంకటరమణారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బొద్దుల నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై బురద జల్లుతున్న పవన్ కల్యాణ్
## హోంమంత్రి చినరాజప్ప



పెద్దాపురం: రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమానికి అహర్నిశలు శ్రమ పడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ పనికట్టుకొని బురద జల్లుతున్నారని ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప విలేకర్ల సమావేశంలో అన్నారు. ఛైర్మన్ రాజా సూరిబాబురాజు నివాసంలో జరిగిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో చినరాజప్ప మాట్లాడుతూ, బీజేపీ, పవన్‌కల్యాణ్‌లు ఏకమై చంద్రబాబును విమర్శించడమే ధ్యేయంగా ప్రచారం చేస్తున్నారని, 40సం॥రాలు అనుభవం కలిగిన చంద్రబాబును, కనీస పరిజ్ఞానం లేని వారు విమర్శించడం తగదని చినరాజప్ప అన్నారు. రాష్ట్రాభివృద్ధికి మాత్రమే కాంగ్రెస్ కలయిక అని, అది దేశస్థాయిలో జరిగినదని, రానున్న కాలంలో దేశాన్ని, ప్రజా స్వామ్యాన్ని రక్షించడానికి మాత్రమే కలయికకు కారణమని చినరాజప్ప తెలిపారు.

**అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి**

అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో చినరాజప్ప మాట్లా డుతూ పెద్దాపురం పట్టణాన్ని రికార్డుస్థాయిలో అన్ని సామాజిక వర్గాల, ప్రభుత్వ భవనాలు, పార్కులు, చెరువులు, రోడ్లు, సెంట్రల్ లైటింగు, ఫుత్‌పాట్‌లు మొక్కలు పెంపకం, బస్ స్టాండు, సంతమార్కెట్ మొ॥ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని చినరాజప్ప అన్నారు.

నా స్వంత నియోజకవర్గంగా దృష్టిని కేటాయించానని, కావున రానున్న 2019 ఎన్నికలలో నన్ను మీ శ్రేయోభిలాషిగా ఆశీర్వదించాలని ప్రజలను చినరాజప్ప కోరారు. ఈ సమావేశంలో ఛైర్మన్ సూరిబాబురాజు, రంధి సత్యనారాయణ, కురుసూరి రాజు, తాళాబత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# పీవీజీ సేవలు చిరస్మరణీయం



విజయనగరం : పేద ప్రజలకోసం పీవీజీరాజు చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. బుధవారం పీవీజీ 23వ వర్ధంతి సందర్భంగా పీవీజీ సమాధివద్ద పూలమాలలు వేసి అశోక్ గజపతిరాజు నివాళులర్పిం చారు. అనంతరం మాన్సాస్ కార్యా లయంలో పీవీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ పేదలకు ఉచిత విద్యను అందించేం దుకు పీవీజీ నిరంతరం ఆలోచనలు చేసేవారన్నారు. జిల్లా కేంద్రంలో 12 విద్యాలయాలను ఏర్పాటు చేసి పేదలు, మహిళలకు విద్యను అందించారని కొనియాడారు. మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ పీవీజీ రాజు ఆదర్శప్రాయుడన్నారు. పేదలకు విద్యను అందించేందుకు పీవీజీ చేసిన కృషి మరువలేని దన్నారు. పీవీజీ ఆశయసాధన కోసం అశోక్ గజపతి రాజు కుటుంబసభ్యులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌గజపతిరాజు సతీమణి సునీలాగజపతిరాజు, మాన్సాస్ కరస్పాండెంట్ కె.వి.ఎల్.రాజు, మాన్సాస్ ట్రస్టు, విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## మారుతున్న ప్రజా జీవితానికి ముఖ్యమైనది సాంకేతికత

ప్రసంగించిన తొలి ప్రపంచ నేత ప్రధాని మోదీనే కావడం విశేషం. ఫిన్‌టెక్ ఫెస్టివల్‌లో ప్రసంగించడం గర్వంగా ఉందని మోదీ ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ రెండు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించనున్నారు.

## రాష్ట్రానికి అన్యాయం చేసిందనే కేంద్రంతో తెగతెంపులు

కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేయడంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చామని ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు చెప్పారు. దేశం నష్టపోకూడదన్న ఉద్దేశంతోనే జాతీయ స్థాయిలో భాజపా వ్యతిరేక శక్తులతో కలిసి కూటమిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇవ్వాల్సినవి ఇవ్వకపోగా.. దాడులతో వేధింపులకు దిగుతున్నారని ఆయన మండిపడ్డారు. జీఎస్టీతో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారన్న సీఎం.. సీబీఐ, ఆర్బీఐ వంటి స్వయం ప్రతిపత్తి కలిగిన వ్యవస్థలను సైతం సంక్షోభంలోకి నెట్టేశారని దుయ్యబట్టారు. తెలుగు జాతి మనుగడ కోసం భాజపాని చిత్తుగా ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## జీఎస్ఎల్‌వీ మార్క్ 3 డీ2 ప్రయోగం సక్సెస్

షార్‌లోని బ్రహ్మ ప్రకాష్ హాలులో మంగళవారం రాకెట్ సన్నద్ధత సమావేశం జరిగింది. ఇందులో గజ తుపానుపై చర్చించారు. దీని ప్రభావం శ్రీహరికోట ప్రాంతంలో అంతగా ఉండకపోవచ్చని.. ప్రయోగానికి ఆటంకాలు ఎదురుకావని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. అనుకున్నట్లుగానే రాకెట్ ఎలాంటి అవాంతరాలు లేకుండా నింగిలోకి దూసుకెళ్లింది. జీఎస్ఎల్‌వీ-మార్క్3 డీ2 వాహక నౌక కమ్యూనికేషన్‌కు సంబంధించిన జీశాట్-29 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి మోసుకెళ్లింది.

జీశాట్-29 ఉపగ్రహం ప్రత్యేకతలు

జీశాట్-29 ఉపగ్రహంలో కేయూ, కేఏ బ్యాండు పేలోడ్‌లు ఉన్నాయి. ప్రధానమంత్రి డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఇస్రో జీశాట్-29కు రూపకల్పన చేసింది. దీనిద్వారా మరో రెండు నూతన అంతరిక్ష సాంకేతికతలపై అధ్యయనం చేయనున్నారు. జీశాట్ సిరీస్‌లో మూడు ఉపగ్రహాలను పంపాల్సి ఉంది. ఇందులో జీశాట్-19 ఉపగ్రహాన్ని 2017 జూన్‌లో శ్రీహరికోట నుంచి కక్ష్యలోకి పంపారు. తర్వాత మళ్లీ జీశాట్-29 ఉపగ్రహాన్ని బుధవారం నింగిలోకి పంపింది. మరో ఉపగ్రహమైన జీశాట్-11 ఉపగ్రహాన్ని డిసెంబరు 4న యూరోపియన్ స్పేస్ పోర్టు నుంచి పంపేందుకు సన్నాహాలు చేస్తోంది.

## దూసుకొస్తున్న ‘గజ’

గంటకు 6 కిలోమీటర్ల వేగంతో వాయువ్య పశ్చిమ దిశగా కదులుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది తీరానికి చేరువయ్యే సమయంలో దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడులోని తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. నేటి రాత్రి నుంచి ఈ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తీరం వెంబడి ఇప్పటికే 60 కి.మీల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. తుపాను నేటి మధ్యాహ్నం పంబన్-కడలూరు మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

అలల తాకిడి ఎక్కువగా ఉన్నందున జాలర్లు, తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తమిళనాడు ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. తుపాను తీరం దాటే సమయంలో దిశ మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణలు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ తుపాను వేదారణ్యం ప్రాంతంలో తీరం దాటుతుందని అమెరికా, తదితర విదేశీ వాతావరణ కేంద్రాలు ప్రకటించడం గమనార్హం.

## నేనున్నాను.. ప్రజలకు భరోసా..

విద్యార్థినిలు ప్రజాసంకల్పయాత్ర జరుగుతున్న చోటుకు తరలివచ్చారు. వైఎస్ జగన్ ఆరోగ్యం ఎలా ఉందో ప్రత్యక్షంగా చూడాలని అక్కడికి చేరుకున్న విద్యార్థినులు ఆయనను కలుసుకున్నారు. జననేతను ఆరోగ్యంగా చూసిన వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలో తమ ప్రాంతం నుంచి బొబ్బిలి వరకు తగినన్ని బస్సులు నడిచేవని గుర్తుచేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ బస్సులు లేక పది గ్రామాలకు చెందిన విద్యార్థులు కాలేజీలకు, పాఠశాలలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిన 2వేల మంది..

పార్వతీపురం నియోజకవర్గంలోని సీతానగరం, బలిజిపేట మండలల్లోని ఎనిమిది పంచాయితీలకు చెందిన నలుగురు సర్పంచ్‌లు, నలుగురు ఎంపీటీసీలు జననేత సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిని జననేత కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు రెండువేల మంది కార్యకర్తలు కూడా పార్టీలో చేరారు.



రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు ప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారిగా జిల్లాకు విచ్చేసిన మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌కు అభినందనలు తెలిపిన గౌరవ మానవ వనరులు మరియు విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు





రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు ప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారిగా జిల్లాకు విచ్చేసిన మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌కు అభినందనలు తెలిపిన నగర సీపీ మహేష్ చంద్ర లడ్డా, నగర ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్, పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, టిడిపి నాయకుడు పుచ్చ విజయకుమార్ తదితరులు

# విజయభాను

## సంపాదకీయం

## అసత్య సమాచారాలు హానికరం

సామాజిక మాధ్యమాల్లో బోగస్ వార్తలపై బీబీసీ చేసిన పరిశోధన భీతిగొలిపే విషయాలను బయటపెట్టింది. జాతీయవాదం, దేశభక్తి పేరుతో బోగస్ వార్తలు యథేచ్ఛగా ప్రచారమవుతూ విస్తరిస్తూ యువతను తీవ్రస్థాయిలో ప్రభావితం చేస్తున్నాయని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలోని కెన్యా, నైజీరియాతోపాటు భారత్‌లో బీబీసీ వరల్డ్ సర్వీస్ గ్రూప్ బియాండ్ ది ఫేక్ న్యూస్ పేరిట చేసిన అధ్యయనంలో అనేక ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. బీబీసీ 16వేల ట్విటర్ ఖాతాలు, 3,200 ఫేస్‌బుక్ సమాచారాల ఆధారంగా అధ్యయనం చేసి బోగస్ వార్తల ప్రమాదాన్ని ప్రపంచానికి తెలియజెప్పింది. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టే ఈ బోగస్ (అసత్య) సమాచారాల మూలంగానే జాతి సమూహాల మధ్య వైరాలు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. ఈ బోగస్ వార్తల విషయం, ప్రపం చవ్యాప్తంగా వాటి ప్రభావం గురించి విస్తృతంగా చర్చ జరుగుతున్నది. ఈ క్రమంలోనే టీవీ, రేడియోతో పాటు డిజిటల్ విప్లవం కారణంగా అందుబాటులోకి వచ్చిన సామాజిక మాధ్యమం లో వార్తల పేరిట చెలామణి అవుతున్న బోగస్ వార్తల ప్రమాదంపై ఆందోళన వ్యక్తమవుతున్న ది. బోగస్ వార్తలపై చర్చ జరుగటమే కాదు, కట్టడి అవసరాన్ని ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాలు గుర్తించటం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా సామాజిక మాధ్యమాలను అతి ఎక్కువగా వినియోగిస్తున్న వారిలో చైనా తర్వాత భారతదేశమే ద్వితీయ స్థానంలో ఉన్నది. ఇటీవలికాలంలో విస్తృతంగా వినియోగంలోకి వచ్చిన స్మార్ట్‌ఫోన్ల వినియోగం కారణంగా సామాజిక మాధ్యమం అందరికీ అందుబాటులోకి రావటమే కాకుండా, అతి బలీయమైన శక్తిగా రూపొందింది. ఈ నేపథ్యంలోనే దేశంలోనూ ప్రధాన పార్టీలన్నీ సామాజిక మాధ్యమాలను తమకు అనుకూలంగా వినియోగించుకునేందుకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసుకున్న తీరు కనిపిస్తున్నది.

2018 మార్చి వరకు భారత్‌లో దాదాపు ఐదు కోట్ల మంది ఈ సేవలను వినియోగిస్తున్నట్లు తేలింది. అమెరికా కన్నా భారత్‌లోనే స్మార్ట్ ఫోన్లు ఎక్కువగా వాడుతున్న తీరు సామాజిక మాధ్యమాల విస్తరణకు తార్కాణంగా చెప్పుకోవచ్చు. సామాజిక మాధ్యమం ప్రజల ఆలోచనా ధోరణులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న వైనం కనిపిస్తున్న ది. అదే సమయంలో కొందరు జాతీయవాద సందేశాలున్న వార్తలను షేర్ చేయటాన్ని తమ బాధ్యతగా భావిస్తున్నారు. సోషల్ మీడియా లో బోగస్ వార్తలు వ్యాప్తి చేస్తున్న గ్రూపులకు, ప్రధాని మోదీ మద్దతుదారులకు మధ్య సంబంధమున్నదని బీబీసీ పేర్కొనటం గమనించాల్సి న అంశం. అలాగే బోగస్ వార్తలను వ్యాప్తి చేయటంలో ట్విటర్‌లోని హిందుత్వ గ్రూపులు వామపక్ష భావజాలమున్న వారికన్నా ఎక్కువ సమన్వయంతో పనిచేస్తుండటం గమనార్హం. బోగస్ వార్తలు సాధారణంగా నిజానికి, అబద్ధానికి మధ్య ఉన్న సన్నని విభజన రేఖను మాయం చేస్తున్న వైనం కనిపిస్తున్నది. బోగస్ వార్తలు అబద్ధాలను నిజాలుగా భ్రమింపజేస్తున్నాయి. జాతీయత, దేశభక్తి పేర భావోద్వేగాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఇలాంటి బోగస్ వార్తల ప్రచారం మూలంగానే ఇటీవలి కాలంలో మూక హత్యలు పెచ్చరిల్లాయి. పిల్లలను కిడ్నాప్ చేసే ముఠాలు తిరుగుతున్నాయనీ, పిల్లలకు మత్తుమందు ఇచ్చి అపహరిస్తున్నారనే ప్రచారం దేశవ్యాప్తంగా సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమైంది. ఈ నేపథ్యంలోనే ఆ మధ్య నాందేడ్‌లో ఓ ఔత్సాహికుడు తన పుట్టిన రోజున పిల్లలకు మిఠాయిలు పంచిపెడుతున్నప్పుడు, అతడిని కిడ్నాపర్‌గా అనుమానపడి రాళ్లతో కొట్టిచంపిన వైనం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. గో రక్షకుల పేరిట, గో మాంసం పేరిట జరిగిన హత్యలు ఆ కోవలోనివేననేది మరువరాదు. రెండేండ్ల కిందటి దాకా ఫేక్ న్యూస్ అనేది పెద్ద విషయంగా ప్రచారంలోకి రాలేదు. కానీ ఏడాది తిరిగేనాటికి ఫేక్ న్యూస్‌అనేది ఆ సంవత్సరంలో అత్యంత ప్రభావితం చేసిన పదంగా ఘనత సాధించింది. ఇవ్వాళ ప్రజాస్వామ్యానికే అతిపెద్ద ప్రమాదంగా పరిగణించే స్థితి వచ్చింది. 2016లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో సోషల్ మీడియా తీవ్రంగా ప్రభావితం చేసి అభ్యర్థుల జయాపజయాలను శాసించిందన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోంచే సామాజిక మాధ్యమాల్లో బోగస్ వార్తల కట్టడికి ఆయా సంస్థల అధిపతులను నిలదీసినప్పుడు వారంతా కట్టె ఇరుగకుండ, పాము చావకుండా అన్న చందాన సమాధానమిచ్చారు. ఫేక్ న్యూస్‌ను కట్టడి చేస్తామని ట్విటర్ చెబితే, ఫేస్‌బుక్ అలాంటి వాటిని గుర్తిస్తే తొలిగిస్తామని చెప్పుకొచ్చింది.



దక్షణ నియోజకవర్గం 28వ వార్డు లో వివేకానంద విగ్రహం, చర్చి నుండి అమ్మోరు వీధి వివేకానంద కోలనీ వరకు రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం లో దక్షణ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టరు పైడి రమణ మూర్తి ఇంటింటికీ నవరత్నాల ఆవశ్యకతను తెలియజేస్తూ కరపత్రాలు పంచి పెట్టారు. ప్రజాసంకల్ప యాత్ర ద్వారా ప్రజా సమస్యలను అధ్యయనం చేసి పార్టీ జాతీయ అధ్యక్షుడు జగన్మోహన రెడ్డి రూపొందించిన నవరత్నాల ద్వారా కలిగే ప్రయోజనం గుర్తు పెట్టుకోని వైయస్ఆర్‌సిపి ని గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రంధి గోపి , బోడ్డేటి ప్రసాద్, రమేష్, శ్రీహరి రేడ్డి , వేంకట రేడ్డి , అయ్యప్ప రేడ్డి , ఊర్వశి, చిన్నమ్మలు, ఈశ్వరారావు, శ్రీనివాస రెడ్డి, ఎ.శివరామకృష్ణ, వేంకట రమణ, బోణి దేవ, రేడ్డి వేంకటరమణ, మహేషు, కనకల ఈశ్వర్, ఆదివిష్ణు, షరీఫ్, బుజ్జి తదితరులు పాల్గోన్నారు .

## చెరకుమడత గ్రామాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



అనంతగిరి : అనంతగిరి మండలంలోని పెద్దబిడ్డ పంచాయతీ చెరకుమడత గ్రామంలో సీపీఎం బృందం పర్యటన కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్.. అనంతగిరి. బుధవారం సీపీఎం నాయకులు గంగరాజు మొసియ కొండలరావు బుదరయ్య చెరకు మడత గ్రామంలో పర్యటన చేసి నష్ట పోయిన పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం నష్ట పోయిన పంటలకు ఎకరాకు 10 వేల రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ పథకంలో పని దినాలు 150 రోజులు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతులు కొండలరావు ఆశన్న గోవర్ధన్ రావు అప్పల స్వామి తదితరులు పాల్గొన్నారు.



విశాఖ శ్రీ అయ్యప్ప అన్నదాన ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సప్తమ వసంత అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదాన్ని (నారాయణ సేవ) పంపిణీ చేస్తున్న కళా ఆసుపత్రి అధినేత, విశాఖ దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి, డాక్టర్ పైడి కళావతి. ఈ నిత్యాన్నదానంలో భాగంగా తమ వంతు నారాయణ సేవకు డాక్టర్ డైరీ ఫారం నుండి రోజుకు 100 లీటర్ల పాలను ఉచితంగా సరఫరా చేస్తున్నారు.

## సుజల స్రవంతితో జిల్లా సస్యశ్యామలం

రోడ్లు భవనాల శాఖ మంత్రి అయ్యన్న పాత్రుడు

నర్సీపట్నం : బాబు జగజ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం వలన జిల్లా సస్యశ్యామలం అవుతుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో లక్షా 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, దీని మూలంగా చోడవరం నర్సీపట్నం నియోజకవర్గాల్లో మండలాలు కోటవురట్ల, కశింకోట మండలాలలో రెండు పంటలు పండుతాయన్నారు. ఈ ప్రాంతంలోని పెద్దలు ఎదురుచూసిన కలల సాఫల్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యాచరణ చేపట్టారన్నారు. ఇప్పటి వారితోపాటు భావి తరాల వారు కూడా లబ్ధి పొందే ఈ పథకం అందజేసిన ముఖ్యమంత్రికి జిల్లా రైతులందరూ కృతజ్ఞతలు తెలియజేయాలి అన్నారు. తాళ్లపాలెం వద్ద ఎత్తిపోతల ద్వారా బుచ్చయ్యపేట మండలం లోని రిజర్వాయర్‌కు పోలవరం నీటిని పంపిస్తారన్నారు. అక్కడి నుండి గ్రావిటీ ద్వారా ఇతర ప్రాంతాల రిజర్వాయర్లకు, తరువాత కాలువల ద్వారా పంట పొలాలకు నీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం వేగంగా పూర్తి కావడానికి సహకారాలు అందించిన నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఇరిగేషన్ సెక్రటరీ శశిభూషణ రావు లకు, కలిసికట్టుగా సహకారం అందజేసిన తన తోటి శాసన సభ్యు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎత్తిపోతల ఆరు నెలల్లో పూర్తి అవుతుందని, చివరి ప్రాంతాలకు నీరు చేరేందుకు మరో ఏడాది పడుతుందని వివరించారు. రిజర్వాయర్ నిర్మాణం మూలంగా నష్టపోయే తోటకూర పాలెం గ్రామస్తులకు కోర్టు తీర్పు ప్రకారం నష్ట పరిహారం ఇస్తామన్నారు. నిర్వాసితులకు పోలవరం ప్యాకేజీ అందిస్తామని తెలిపారు. గురువారం చోడవరంలో జరిగే ముఖ్యమంత్రి సభకు రైతులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేయాలని మంత్రి పిలుపునిచ్చారు.



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

## సమయం (కవి సమయం)

## దుష్టులకు దూరంగా వుండవలెను

దుష్టులతో స్నేహం చేస్తే మనకూ అదే విధమైన పేరు వస్తుంది. మీరు మంచివారయినా మీ సావాసగాళ్ళు చెడ్డవారైతే మిమ్మల్ని కూడా చెడ్డవారిగానే ఈ లోకం పరిగణిస్తుంది. తాడిచెట్టు క్రింద కూర్చుని పాలు త్రాగినా కల్లు తాగుతున్నాడనే అంటారు. అంటే దుష్టుల ఛాయకు అంత చెడ్డపేరు వుందన్నమాట. చెడ్డవారితో స్నేహం మొదలు బాగానే వుంటుంది. కానీ చివరకు వ్యసనాలను, అనేకమైన ఇతర దుర్గణాలనూ నేర్పిస్తుంది. కాబట్టి చెడ్డవారికి దూరంగా వుండటం మంచిది. ఈ విషయాన్ని ఓ వేమన పద్యం ద్వారా విందాం.

'కానివానితోడు గలసి మెలుగుచున్న
గానివానివలెనె కాంతురవని
తాడిక్రిందుబాలు త్రాగిన చందమౌ
విశ్వదాభిరామ వినురవేమ'

... రచయిత
వడ్లమాని అన్నపూర్ణ

## శ్రీచైతన్యలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నర్సీపట్నం : నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో అట్టహాసంగా బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా సభను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన పాఠశాల ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి జవహరల్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. సభలో ఆయన నెహ్రూ జన్మవృత్తాంతాన్ని వివరిస్తూ దేశానికి స్వాతంత్రం రావడంలో ఆయన ముఖ్య పాత్ర వహించారని, ప్రజల ఆదరాభిమానులతో తొలి ప్రధానమంత్రిగా ఎంపిక అయ్యారని కొనియాడారు. అనంతరం తమ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న సాహసబాలిక కలగర్ల సాహితిని సన్మానించారు.

సాహితి నవంబర్ 4న సముద్రంలో మునిగిపోతున్న ఇద్దరు చిన్నారుల ప్రాణాలు కాపాడి తన దైర్య సాహసాలు ప్రదర్శించిందన్నారు. విద్యార్థులకు విచిత్ర వేషదారణ పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కురచాహర్షిణి భరతనాట్యం, పూర్వ ప్రాధమిక విద్యార్థుల క్యాట్‌వాక్ చూపరులను ఆకట్టుకున్నాయి.


## మాధవధార జివియంసి పాఠశాలలో ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి ఉత్సవాలు



మాధవధార : జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం మాధవధార జివియంసి పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాధవధార జివియసి పాఠశాల ఛైర్మన్ సనపల బంగారురాజు హాజరయ్యారు. ముందుగా పిల్లలకు నెహ్రూ తాలూక ఆవశ్యకతను, జీవితచరిత్ర వివరించారు. ఈ సందర్భంగా ముందుగా ఉపాధ్యాయులు, పిల్లలు సమక్షంలో భారీ కేక్ ఛైర్మన్ సనపల బంగారురాజు పిల్లల చేత ఏక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సనపల పాండురంగారావు, మూల రాము, సనపల అనీల్‌కుమార్, సనపల మాధవరావు, పైడి ప్రతాప్, జి.బ్రహ్మాజి, ఎన్.ధనుంజయరావు, ఎస్.ఎన్.రమణ, ఎస్.దుర్గాకుమారి, పి.రజనీ తదితరులు పాల్గొని మిఠాయిలు పంచుకుని ఘనంగా నెహ్రూ ఉత్సవాలు నిర్వహించారు.

# సాయిబాబా చిన్న కథలు

## సంకీర్తన



### మే.. మే.. మే..

శ్రీ రామచంద్రుడు రావణ వధానంతరం పట్టాభిషిక్తుడై రాజ్యపాలన చేస్తున్నాడు. కైక మహారాణి రాముని వద్దకు వెళ్లి, "నాయనా! నావలననే గదా నీకు అనేక కష్టములు కలిగినవి.
అభిమాన, మమకారములచే నిన్ను బాధపెట్టాను. ఈ పాప పరిహారమునకు ఏదైనా ఒక మార్గమును ఉపదేశించు" అని అడిగింది.

శ్రీరామచంద్రుడు "అమ్మా! నీవు కోరినట్లే చేస్తాను. నీవు ముందుగా సరయూ నది తీరమునకు వెళ్లి స్నానమాచరించి, అక్కడ చుట్టు ప్రక్కల ఏమి కనబడుతాయో, ఏమి వినబడుతాయో, ఏమి జరుగుతుందో గమనించు" అన్నాడు.


కైక తన చెలికత్తెలతో సరయూ నదిలో స్నానం చేసి, చుట్టు ప్రక్కల అంతా కలయచూసింది. అక్కడ గొర్రెలు, మేకలు పచ్చగడ్డిని మేస్తున్నాయి. మేకలు నిరవధికంగా మే.. మే.. మే.. అని అరుస్తున్నాయి. ఆమె అంతఃపురము చేసింది. శ్రీరామచంద్రుడు ఆమెతో "అమ్మా! సరయూ నదీ తీరమునకు వెళ్లితివా? అక్కడ ఏ మృగములున్నాయి?" అని ప్రశ్నించాడు. కైక "నాయనా! అక్కడ మేకలు, గొర్రెలు మేస్తున్నాయి. అవి ఏమి చేస్తాయి? మే.. మే.. మే.. అని అరుస్తున్నాయి. అది వాటి స్వభావమే కదా!" అన్నది. అప్పుడు శ్రీరాముడు 'మే అంటే ఏమిటి?' అని అడిగాడు. ఆమె ఏమీ బదులు చెప్పలేదు. శ్రీరామచంద్రుడు 'మే' అంటే నేను ఎవరు? అని అర్థము. మేకలు కూడా నేనెవరు? నేనెవరు? అని విచారణ సలుపుతున్నాయి. మానవులు గొర్రెలు, మేకలు కన్నా శ్రేష్ఠులు కదా! మరి మానవులు కూడా "నేనెవరు" అని గుర్తించడానికి ప్రయత్నించాలి. లేకుంటే గొర్రెల కంటే హీనము" అని అన్నాడు.

ఈనాడు అందరూ నీవెవరు? వారెవరు? అనే ప్రశ్నలు వేస్తున్నారే తప్ప, నేనెవరు అని ప్రశ్నించుకోవడం లేదు. నేనెవరు అంటూ పుట్టి, నేనెవరు అంటూ గిట్టి ఏమి లాభం? కోఅహం అంటూ పుట్టి, సోఅహం అంటూ మరణించాలి.

### 'అమృతస్య పుత్రః'

ఒక దినము చైతన్య మహాప్రభువు ఇంటి ముందు గడపకు అవతల ఒక వ్యక్తి మురికి పట్టిన శరీరముతో, చింపిరి గుడ్డలతో, జడలు కట్టిన శిరోజములతో కన్నులు మూసుకుని నిల్చుని ఉన్నాడు.
అతనిని చూచి చైతన్య మహాప్రభువు బయటకు వచ్చి "నాయనా! నీవు ఎవరు? ఎందుకు ఇక్కడ నిల్చున్నావు? లోపలికి రావచ్చును కదా! రా!" అని ఆప్యాయంగా పిలిచాడు.

...సశేషం



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్)

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికై ప్రతి నెల ప్రతి జిల్లాలోని సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ వినియోగ సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) ఛైర్‌పర్సన్, విశ్రాంతి జడ్జి దుంపల ధర్మారావు పేర్కొన్నారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు సంబంధించిన వివరాలను ఈ సదస్సులలో నేరుగా పాల్గొని ఛైర్‌పర్సన్ సిజిఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చునని, అలాగే విశాఖపట్నం సీతమ్మధారలో సిజిఆర్ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో ఛైర్‌పర్సన్ దుంపల ధర్మారావుతో పాటు సిజిఆర్ఎఫ్ కమిటీ సభ్యులు కె.బాలాజీ, పి.వి.రమణారావు, బాలజీ ప్రసాద్ పాండే పాల్గొంటారు.

## క్యాన్సర్‌ను జయించిన బాలలు



విశాఖపట్నం : కాన్సర్ ఒక జబ్బు మాత్రమేనని, ఈ వ్యాధితో పోరాడి జయించగలమనే నమ్మకాన్ని కల్పిస్తున్న చిన్నారులు ఇస్తున్న సందేశాన్ని సమాజానికి చూపిస్తున్న నిర్వాహకులను వుడా వీసీ బసంత్‌కుమార్ అభినందించారు. బాలల దినోత్సవం సందర్భంగా కాన్సర్‌ను జయించిన చిన్నారులతో మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, శ్రేయ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వుడా చిల్డ్రన్ థియేటర్‌లో బుధవారం బాలల క్యాన్సర్‌పై విజయత్సోవాన్ని నిర్వహించారు. క్యాన్సర్‌ను పోరాడి జయించవచ్చునని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులను అలరించేందుకు మ్యాజిక్, డాన్స్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్‌రెడ్డి, డా.చంద్రశేఖర్, క్యాన్సర్ చిన్నారులు, తల్లిదండ్రులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పడమటమ్మ ఉత్సవ ఖ్యాతిని ఇనుమడింపజేసిన సీతారాం అన్ని తానై ఊరేగింపు నిర్వహణ



అనకాపల్లి : కశింకోట మండల ప్రజల ఆరాధ్య దేవత అయిన శ్రీ పడమటమ్మ తల్లి ఉత్సవ ఖ్యాతిని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం మరింత ఇనుమడింపజేసారు. బుధవారం ఆ గ్రామంలో జరిగిన అమ్మవారి ఊరేగింపులో సీతారాం అన్ని తానై ముందుండి నడిపించారు . చిడతలు, కోలాటాలు, తీన్మార్ వాయిద్యాలతో ఊరేగింపును అంగరంగ వైభవంగా జరిపించారు. ఊరేగింపు పొడుగునా సీతారాం జన నీరాజనం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాండ్రేగుల సునీల్, గల్లా వినోద్, వెల్లంకి గోవిందు, పాము పైడిరాజు, దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, మారిశెట్టి శ్రీను, నిమ్మదల సురేష్ రంగా, సురభి హరీష్, అమరపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాపోటీల్లో ప్రతిభ విద్యాలయం ప్రథమ స్థానం



సబ్బవరం: మండల కేంద్రంలోని సబ్బవరం ప్రతిభ విద్యాలయంలో ఈనెల 10 నుండి 13 వరకు జరిగిన జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించిన ప్రతిభ కప్ క్రీడాపోటీల్లో ఫైనల్‌లో సబ్బవరం ప్రతిభ విద్యాలయం ప్రథమస్థానంలో సత్తాచ చాటింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాస్కెట్‌బాల్ సెక్రటరీ బాజ్జీ, రామయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ నీహారిక, రాజు తదితరులు పాల్గొన్నారు.

### అడివివరం శాఖాగ్రంథాలయంలో 51వ అఖిల భారత గ్రంథాలయ వారోత్సవాలు



సింహాచలం : 72వ వార్డు పరిధి అడివివరం శాఖా గ్రంథాలయంలో 51 వ అఖిలభారత గ్రంథాలయ వారోత్సవలు బుధవారం ఘనంగా ప్రారంభించారు టిడిపి అర్బన్ ఉపాధ్యక్షుడు మరియు టిడిపి నాయకుడు కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్రి స్వామి, వైస్సార్ సీపీ నాయకులు కొలుసు ఈశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జండా ఎగరవేసి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని పద్మజ మరియు టిడిపి నాయకులు లంక సత్తిబాబు నరవల అప్పారావు, పంచదార్ల శ్రీనివాస, రాజనాల సత్తిబాబు, నాక్కాన రావియాదవ్, ఇతర నాయకులు ప్రజలు పాల్గొన్నారు

### అనాథాశ్రమ పిల్లలకు టూత్ బ్రష్‌లు, టూత్‌పేస్ట్‌లు



భీమునిపట్నం : తగరపువలస వాస్తవ్యులు ఎస్.ఆర్.ఎల్ మల్టిస్పెషలిటీ డెంటల్ హాస్పిటల్ మరియు రంగూరి కన్నారావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బుదవారం బాలల దినోత్సవం సందర్భంగా కరుణా నిలయం అనాధా శ్రమ పిల్లలకు వారి దంత సంరక్షణ కు టూత్ బ్రష్ లు, టూత్ పేస్ట్ లు మరియు మందులు మన వుయ్ కేర్ యు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వారికి ఆటలు ఆడించి బహుమతులు మరియు స్నాక్స్ రిక్క గోపాల్ రెడ్డి ధనసాయంతో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో డాక్టర్ ఆర్. గణేష్ కన్నా, వెంపాడ శ్రీనివాసరెడ్డి , మేరి, రాజు, సోమేష్ , భవాని లు పాల్గొన్నారు.

### భీమిలిలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



భీమునిపట్నం : స్థానిక గ్రంథాలయం 51వ గ్రంథాలయ వారోత్సవాలు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిది గా విచ్చేసిన జోనల్ కమీషనర్ పి.దుర్గా ప్రసాద్, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ మాట్లాడుతూ ఈ రోజు నెహ్రూ జయంతి అని దీనిని బాలల దినోత్సవం గా జరుపుకుంటారని తెలిపారు. నెహ్రూ కు పిల్లలంటే చాలా ఇష్టమని అన్నారు. గ్రంధాలయాలు భావితరాలకు పునాది రాళ్ళు గా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గంటానూకరాజు మాట్లాడుతూ పిల్లలు గా ఉండే స్థాయిలోనే మంచి నిర్ణయాలు తీసుకోవాల ని .కాని నేటి బాలలు సెల్ ఎక్కువగా వాడటం వలన మానాసికమైన వత్తిడికి గురికావడంతో పాటు అనారోగ్య పాలవుతున్నారని అలాగే చదువు మీద శ్రద్ద చూప కుండా మానసిక వత్తిడి కి లోనవు తున్నారని, విద్యార్థులు గ్రంథాలయమును వినియోగించే విదంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు. భీమిలి మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంను ఉపయోగించడం వలన సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని కావున ప్రతీ ఒక్కరు గ్రందాలయమును సందర్శించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయం అదికారి బి.వి.ఎస్.అప్పారావు మాట్లాడుతూ ప్రస్తుతం వున్న గ్రంథాలయం సరిపోవడం లేదనీ పైన అంతస్తు కడితే బాగుం టుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృష్ణారావు, విశ్రాంత తెలుగు పండిట్ వి.నాగమణి టీడీపీ నాయకులు పెంటపిల్లి. యోగీశ్వర్రావు, కాసరపు నాగరాజు, మారోజు. సంజీవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బవరం శాఖ జాతీయ గ్రంధాలయం వారోత్సవాలు ప్రారంభం

సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక జాతీయ గ్రంధాలయం వారోత్సవాలు ఘనంగా బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాలకు ముఖ్య అతిధిగా ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. భారతదేశం మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు నవంబర్ 14 సందర్భంగా ముందుగా ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ ఈ దేశానికి పటిష్టమైన ఆర్థిక పునాది నిర్మించారని, ప్రపంచంలో మన దేశం మూడో ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఆయన అవలంభించిన విధానాలే కారణమని పేర్కొన్నారు. ఈ వారోత్సవాలు నవంబర్ 14 నుంచి 20వతేదీ వరకు జరుగుతాయని గ్రంధాలయ అధికారి పి.వి.రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బి.నరసింహమూర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన ఎంపీపీ గొర్లి

## చంద్రన్న భీమా బాండ్లు అందనివారు ఏపిడిలను సంప్రదించండి

### - యుసిడి ప్రాజెక్టు డైరక్టర్ డి.శ్రీనివాసన్

విశాఖపట్నం : 2017-18 సంవత్సరంలో నూతనంగా నమోదైన అసంఘటిత కార్మికులకు చంద్రన్న బీమా బాండ్లు పొందుటకు సంబంధిత జోనల్ కార్యాలయ ఏపిడిలను సంప్రదించి పొందవచ్చునని యుసిడి ప్రాజెక్టు డైరక్టర్ డి.శ్రీనివాసన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు వారి యొక్క ఆధార్ కార్డు జెరాక్స్ కాపీలతో జోనల్ కార్యాలయం యుసిడి విభాగంలో ఏపిడిలను సంప్రదించడం ద్వారా మీ యొక్క చంద్రన్న భీమా బాండ్స్ ప్రింట్ చేసి అందజేస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటవ జోన్ ఒకటి నుండి ఆరవ వార్డు ల వారకు మధురవాడ జోనల్ కార్యాలయం డిప్యూటి పి.ఓ కె.లక్ష్మి , 7వ వార్డు నుండి 18 వ వార్డు వరకు ఆశిల్‌మెట్ట జంక్షన్ ఏపిడి కె.మస్తాన్ బేబి, మూడవ జోన్ 19 నుండి 30 వార్డుల వరకు జోనల్ కార్యాలయం సూర్యాబాగ్ వై.నాగమణి, నాలుగవ జోన్ 31 నుండి 49వ వార్డుల వరకు జ్ఞానాపురం ఎమ్.చిట్టిబాబు, 50వ వార్డు నుండి 65వ వార్డు వరకు 5వ జోన్ గాజువాక జోనల్ కార్యాలయం కె.రజనికుమారి, 66వ వార్డు నుండి 72వ వార్డు వరకు ఆరవ జోన్ వేపగుంట పి.ప్రసాద రావు, భీమిలి అన్ని వార్డులుకు టిపిఆర్ఓ బి.శ్రీనివాస రావు, అనకాపల్లి అన్ని వార్డులకు టిపిఆర్ఓ పి.వి రమేష్ బాబు లను సంప్రదించాలని కోరారు. ఆధార్ కార్డు, జెరాక్‌కాపీతో చంద్రన్న భీమాబాండ్ పొందుటకు రూ.15 సర్వీస్ చార్జి చెల్లించాలని కోరారు.

## పూసపాటి విజయరామ గజపతి రాజు 23వ వర్ధంతి



భీమునిపట్నం : స్థానిక పాత బస్ స్టాండ్ దగ్గర ఉన్న పూసపాటి విజయరామ గజపతి రాజు 23వ వర్ధంతి చ సందర్భంగా ఆయన విగ్రహానికి భీమిలి టి.డి.పి. డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ. రాజరికంలో పుట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ముద్రవేసుకున్న మహోన్నతమైన వ్యక్తని ప్రజల సంక్షేమం కోసం వీరి కుటుంబానికి ఉన్న 14,000 ఎకరాలు భూమిని ధారాదత్తం చేసారని. దీని ద్వారా మాన్సస్ సంస్థ స్థాపించి దీని ద్వారా ఎన్నో విద్యాలయాలు, ఆసుపత్రులు కట్టించారని . విజయనగరంలో ఉన్న కోరుకొండ సైనిక్ స్కూల్ ను స్థాపించారని. ఉత్తమ పార్లమెంటేరియన్ గా పేరు తెచ్చుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమం ను భీమిలి టి.డి.పి. డివిజన్ మరియు హిందీ ప్రేమిమండలి సంయుక్తంగా నిర్వహించారు ఇందులో ఆదర్శ హిందీ ప్రేమి మండలి అధ్యక్షులు కె.యస్.ఆర్. కృషారావు మాస్టర్, టి.డి.పి. నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవకుమార్, దాసరి వెంకటేష్, కొక్కిరి అప్పన్న, గూడుపు రాజు, రాజగిరి రమణ ఆదర్శ హిందీ ప్రేమి మండలి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం



విశాఖపట్నం : రుషికొండ 6వ వార్డు వాడపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా ఏర్పాటు చేసిన బాలల ధినోత్సవానికి ముఖ్యఅతిధిగా స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి మనవడు ఎమ్.శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లడుతూ నేటి బాలలే రేపటి దేశ నాయకులుగా ఎదగాలని విద్యార్థులు విలు వలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యార్థులకు ప్రస్తుత మారుతున్న పరిస్థితిల బట్టి భవిష్యత్‌కు ఉపయోగపడేలా అధునాతన టెక్నాలజీతో కూడిన విద్యను బోధిం చాలని ఉపాధ్యాయలను కోరారు. విజ్ఞానంతో కూడిన విద్యతో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి సామాజిక కార్యక్రమాలపై అవగాహనా కల్పించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సహయ, సహకారాల విద్యార్థులకు సక్రమంగా అందేలా చూడాలని కోరారు.విద్యార్థులతో కలిసి మొక్కలను స్కూల్ అవరణంలో నాటి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు, స్థానిక నేతలు రమేష్, వీర్రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతీ కళాశాలలో ఈనెల 18వ తేదీన మహారుద్రాభిషేకం

భీమునిపట్నం : తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాల లో ఈనెల 18వ తేదీన మహారుద్రాభిషేకం జరుగుతుందని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు మరియు అవంతీ కళాశాల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా బుదవారం అవంతీ కళాశాల ఆవరణలో విలేఖరులతో సమావేశం నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసమని, రుద్రునికి ప్రీతికరమైన విత్ర పుణ్య నదీజలాలతో, విశేష ద్రవ్యములతో,విశేష పుష్పాలలు మధుర ఫల రసాలతో, కోట్ల నామ సంకీర్తనలతో హిమాలయ నాగ సాధువులచే ఆశీర్వదింపబడిన 200 మంది శిష్యులు పూజలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.స్వామి జ్ఞాన ప్రసన్న మాట్లాడుతూ సుమారు ఇరవై అడుగుల లోతు నుండి రెండున్నర టన్నుల మట్టితీసి ఏడు అడుగుల మట్టి శివలింగ రూపంలో కొలువు దీరిన రుద్రునికి శంఖు,డమరుక,వాయిద్యాలతో మహా రుద్రాభిషేకం, మహా భస్మాభిషేకం,రెండువందల రకముల పూజాద్రవ్యలు, రెండువేల లీటర్ల నీటితో పంచామృతాలతో వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం రుద్రాభిషేకం గోడ పోస్టల్ ను ఆయన విడుదల చేశారు. 18 ఆదివారం సాయంత్రం 6.10 ని.లకు కార్యక్రమం ప్రారంభమయి 7.40 వరకూ జరుగుతాదని తెలిపారు. ఈ సమా వేశంలో అవంతి కళాశాల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి : ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని, అనకాపల్లి శాసన సబ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని పూడిమడకరోడ్‌లో ఉన్న కళ్యాణి నర్సింగ్‌హొమ్‌లో బుధవారం పట్టణ అధ్యక్షులు డాక్టర్ కెకెవిఎ నారాయణరావు అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ సమావేశానికి ఎమ్మెల్యే పీలా ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. సమయం తక్కువగా ఉందని, సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. వార్డు కార్యకర్తలు అధ్యక్ష కార్యదర్సులు పట్టణ కార్యవర్గం ముమ్మరంగా సభ్యత్వ నమోదును చేపట్టాలని సూచించారు. తిరిగి అధికారంలోకి రావాలంటే కార్యకర్తలే అందుకు కారణం అవుతారన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తున్న తీరును వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఇన్ని కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎక్కడా లేదన్నారు. ఒక్క తెలుగుదేశంపార్టీకే ఆ ఘనత దక్కుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీష్, తెలుగుదేశంపార్టీ అర్బన్ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, డాక్టర్ విష్ణుమూర్తి, సత్యవతి, నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ కొణతాల వెంకటరావు, బిఎస్ఎంకే జోగినాయుడు, దేమునిగుమ్మం వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాలి

### రోడ్లు భవనాల శాఖ మంత్రి అయ్యన్న పాత్రుడు



నర్సీపట్నం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత గల వారందరికి అందేలా కృషి చేయాలని ప్రజా ప్రతినిధులు, నాయకులను రోడ్లు భవనాల శాఖ మంత్రి చింత కాయల అయ్యన్న పాత్రుడు ఆదేశించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో లబ్ధిదారులను గుర్తించి వారికి అవసరమైన పథకం అందేలా సహాయం చేయాలన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం లో ఇళ్ల స్థలాలు, స్థలం ఉండి గృహం నిర్మించుకునేందుకు అవసరమైన వారి జాబితాను తయారు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రైతు రథం పథకం లో ట్రాక్టర్లు ఇచ్చేందుకు వెంటనే అర్హులను గుర్తించాలన్నారు. వజ్రగడ, నాతవరం గ్రామాలకు పశువైద్యశాలలు మంజూరైనప్పటికీ స్థలాలను గుర్తించక పోవడం పట్ల అసంత అప్తి వ్యక్తం చేశారు. వెంటనే స్థలాలను సేకరించాలని సంబంధిత నాయకులను ఆదేశించారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం క్రింద చేయవలసిన పనులను గుర్తించి అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. అవసరమైన అబివృద్ధి పనులను తెలియజేయాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులు, నాయకులు సమన్వయంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ రుత్తల చినరమణ, మాకవరపాలెం జెడ్పిటిసి కసిపల్లి కుమారి, ఎంపిపి సుకల రమణమ్మ, సన్యాసిదేముడు, సుర్ల లక్ష్మీ నారాయణ, పార్టీ నాయకులు లాలం శ్రీరంగస్వామి, వెంకటరావు, జి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# క్లీనికల్ స్ట్రాటజీస్‌పై గీతం వర్క్‌షాప్




విశాఖపట్నం: రాష్ట్రంలోని నర్సింగ్ కళాశాలలోని వారికి క్లీనికల్ స్ట్రాటజీస్‌పై ఒక రోజు వర్క్‌షాప్‌ను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ లో బుధవారం నిర్వహించారు. నర్సింగ్ వృత్తిలో సేవాభావంతో పాటు కాలానుగుణంగా వైద్య పరిజ్ఞానం పట్ల అవగాహన అవసరమని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిమ్‌సర్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు, జిమ్‌సర్ ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ పి.శ్యామ్‌ప్రసాద్, గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.ప్రభావతి, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.కనకలక్ష్మీ, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు రికార్డ్ స్థాయిలో జరుగుతోంది

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: టిడిపీ సభ్యత నమోదు రికార్డు స్థాయిలో జరుగుతోందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. విశాఖ దక్షిణం, 26వ వార్డు, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యత నమోదు రాష్ట్రంలో టాప్‌ర్యాంక్ సాధించాలని ఆకాంక్షను వ్యక్తంచేశారు. ఆదినుంచి ఆడపడుచులే టిడిపీ కి అండగా నిలుస్తున్నారని టిడిపీతో వారికి ఉన్న బంధం విడదీయలేనిదని స్పష్టంచేశారు. సభ్యత్వం నమోదైనవారికి రూ. 2లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. సభ్యత్వ నమోదులో తీవ్రంగా శ్రమిస్తున్న బుచ్చారామరెడ్డి తదితరులను అభినందించారు. త్వరలో జరగనున్న కానిస్టేబుల్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. దక్షిణ నియోజకవర్గం చెందినవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుచ్చారామరెడ్డి, చిన రెహమాన్, నాయన రాజారెడ్డి, సూరి అప్పారావు, ఫియాజ్ రెహమాన్, అలేటీ వెంకటరావు, సన్నీ, లీల, గౌరీ, మున్నమ్మ, రజియా, నాయన నాగ భూషణం,బుచ్చా అప్పలనాయుడు పాల్గొన్నారు.

# యూనివర్సల్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం




విశాఖపట్నం: టౌన్ కొత్తరోడ్ నందుగల యూనివర్సల్ పబ్లిక్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. బాలల దినోత్సవం రోజున టౌన్ కొత్తరోడ్, జె.ఎన్. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన బాలల విచిత్ర వేషధారణలో దాదాపు 150 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. వారి వేషధారణ అక్కడికి విచ్చేసిన ఆహుతులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కన్నుల పండుగ చేసాయి. ఈ బాలల దినోత్సవంలో భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ జి. నారాయణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల యాజమాన్యంతో కలసి నవంబర్ 8వ తేదీన ఛారిటీడేగా జరిపింది. ఈ విధంగా చేకూరిన విరాళం 25000 రూపాయలను శ్రీకాకుళం తిత్లీ బాధితులకు అందచేస్తున్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో బుధవారం ప్రత్తిపాడు కోర్టు ఆదేశాల మేరకు స్థానిక జూనియర్ కళాశాల నందు న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ప్రత్తిపాడు కోర్టు ప్యానెల్ అడ్వకేట్ రాజాల.చిట్టిబాబు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు సమాజంలో ఉన్న ప్రతీ ఒక్కరూ చట్టాలపైన, న్యాయ వ్యవస్థపైన, పోలీసు వ్యవస్థపైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ర్యాగింగ్ చట్టం, వినియోగదారుల హక్కు చట్టం, ప్రామిసరీ నోట్లు, చెక్కు బౌన్స్ వంటి చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జొన్నాడ.రాజేష్, కాలేజీ ప్రిన్సిపల్ డొంకాడ.గిరి, లెక్చరర్ గంటసాల.వెంకట్, సుంకర.ప్రసాద్, శ్రీనివాస్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శారదా విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న శ్రీ శారదా విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలలు వివిధ రూపాలలో వేషధారణ ధరించి ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా స్కూలు యాజమాన్యం పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మార్నీడి.సత్య అర్జునరావు, డైరి కె.కృష్ణ వర్మ,ప్రిన్సిపల్ బొనగిరి.శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ మరియు వనితా క్లబ్ ఆద్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో స్థానిక వాసవి క్లబ్ మరియు వనితా క్లబ్ ఆద్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల నందు మరియు జిల్లా పరిషత్ హైస్కూల్ మరియు గోపాలపట్నం ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల నందు పిల్లలకు బాలల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రధమ,ద్వితీయ బహుమతులను,మెడల్స్ మరియు పుష్ప గుచ్చములను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రవి మాష్టారు,వాసవి క్లబ్ ప్రెసిడెంట్ రమేష్, సెక్రటరీ రాజేష్ మరియు క్లబ్ సభ్యులు దాసరి.మురళి,ప్రసాద్, సుబ్రహ్మణ్యం మరియు వనితా క్లబ్ సెక్రటరీ అనూరాధ,కోశాధికారి ఉద్దగిరి.లక్ష్మి,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దృష్టికి గోవాడ షుగర్స్ సమస్యలు ...

## - మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ

చోడవరం : గోవాడ షుగర్స్ సమస్యలపై మాజీ ఎమ్మెల్యే, వైసీపి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం చోడవరం విచ్చేసిన జిల్లా కలెక్టర్ ధర్మశ్రీ కలసి రైతాంగం సమస్యలు, ఫ్యాక్టరీలో అవినీతి తదితర విషయాలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ఫ్యాక్టరీ మహాజన సభలో స్థానిక ఎమ్మెల్యే ప్రకటించిన రూ.300లు ప్రోత్సాహకాన్ని చెల్లించాలన్నారు. నిరంతరం ఫ్యాక్టరీ యాజమాన్యం చెబుతున్న కర్మాగారం నష్టాలపై సిబిసిఐడిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. ఈ యేడాది క్రషింగ్ ప్రారంభంలోగా బకాయిలు చెల్లించాలని, ఫ్యాక్టరీ అవినీతి అక్రమాలపై తక్షణం ప్రభుత్వం విచారణ జరిపించకపోతే కాటాలవారీగా ఆందోళన చేపడతామన్నారు. కలెక్టర్‌కు వినతి అందజేసిన ఏడువాక సత్యారావు, మారిశెట్టి శ్రీకాంత్, పట్టణ మహిళ అధ్యక్షురాలు అల్లాడ భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఎనీ టైమ్ మద్యం

## 'కబోది'లా వ్యవహరిస్తున్న మద్యనిషేధ అండ్ ఆబ్కారీ 'అధికారులు'



కాకినాడ : తూర్పు గోదావరి జిల్లా ప్రధాన నగరమైన కాకినాడలో విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బెల్టుషాపుల నిషేధం... మద్యం అమ్మకాలలో సమయపాలన వంటి కీలక నిర్ణయాలను తీసుకొని వాటిని సక్రమంగా అమలు చేయాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసింది. అయితే మామూళ్ళ మత్తుకుఅలవాటు పడిన ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ ఆదేశాలను అమలు చెయ్యకుండా ప్రభుత్వ ఆశయానికి తూట్లుపొడుస్తున్నారు. నగరంలో ప్రధాన సెంటర్లలో మద్యం అమ్మకాలు నిత్యం సాగుతున్నా పట్టించుకోకపోవడంతో కళ్ళుండీ కబోదిలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో ఎక్కడ చూసినా రేయి...పగలు తేడా లేకుండా మద్యం అమ్మకాలు సాగిస్తున్నా మిన్నకుండిపోవడం తూర్పుగోదావరి జిల్లా కాకినాడ ఎక్సైజ్ అధికారులకే చెల్లింది. దీనివెనుక లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తుంది. . ప్రత్యేక బృందాల దాడులు, ఆకస్మిక తనిఖీలు అంటూ ప్రకటనలతో ఊదర గొట్టే ఎక్సైజ్ అధికారులు మాత్రం మద్యం షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదని పలువురు వాపోతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదనే నిబంధన ఉన్నప్పటికీ మద్యం షాపుల ముందు, రోడ్డుపైన మందుబాబులు మందు తాగుతూ తూలుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులకు కనబడటంలేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మద్యం షాపుల షట్టర్ (ఇనుప రేకు తలుపు)లకు కన్నం పెట్టి మరీ అమ్మకాలు సాగిస్తున్నారు. ఉదయం 10గం॥ల తర్వాత మద్యం అమ్మకాలు ప్రారంభించి రాత్రి 10గం॥లకు మద్యం అమ్మకాలు నిలిపివేసి దుకాణాలు మూసివేయాలి. కాని ఎక్సైజ్ శాఖ ఉదాసీనంగా వ్యవహరించడం వలన కాకినాడ నగరంలో ఎనీటైం మద్యం షాపులలో వేళాపాళా లేకుండా నిర్భయంగా అమ్మకాలు సాగిస్తున్నారు. ఇకనైనా వృత్తి ధర్మాన్ని పాటించి తమ ఉనికిని కాపాడుకొంటూ ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరుతున్నారు.

### నేటి బాలలే రేపటి పౌరులు

చోడవరం : నేటి బాలలే రేపటి పౌరులని చాటి చెప్పిన చాచాజీ నెహ్రూ కలలను సార్ధకత చేయాల్సిందిగా సీనియర్ సివిల్ జడ్జి పి.శివరాం ప్రసాదు పిలుపునిచ్చారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి పట్టణ న్యాయమూర్తులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి పి.శివరాం ప్రసాదు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో పిల్లల్ని పెంచాల్సిందిగా తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు సూచించారు. వ్యక్తిలో విద్యార్ధి దశ కీలకమైనదని తెలిపారు. విద్యార్ధి దశలో సాధించిన పురోగతి పైననే జీవితం ఆధారపడుతుందని తెలిపారు. గురువులు రాజీ పడకూడదన్నారు.

# అభిమాని కుటుంబానికి రూ.5వేలు అందజేత

## తారక్ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సాయం



పిఠాపురం : ఇటీవల మృతి చెందిన కంబాల జోగిరాజు కుటుంబానికి తారక్ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం రూ.5వేలు ఆర్ధిక సాయం అందించారు. మృతిచెందిన జోగిరాజు బాలకృష్ణ మరియు జూనియర్ ఎన్టీఆర్ అభిమాని. తారక్ సంక్షేమ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అర్లె సత్యన్నారా యణ, జిల్లా జాయింట్ సెక్రటరీ ఎన్.ఎ. కుమార్, పిఠాపురం టౌన్ ప్రెసిడెంట్ నల్లా గోవింద్ ఆధ్వర్యంలో సాయమందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మృతిచెందిన అభిమాని కుటుంబాన్ని కొంతయినా ఆర్ధికంగా ఆదుకోవాలన్న సదుద్దేశ్యంతో ఈ ఆర్ధికసాయమందించామని, బాలకృష్ణ మరియు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులుగా ఇది మా బాధ్యత అని అన్నారు. తారక్ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు సత్యన్నారాయణ మరియు ఎన్.ఎ కుమార్, ఎన్ గోవింద్ తెలిపారు.

# దళారులను నమ్మి మోసపోకండి

## చైర్మన్ రాజా సూరిబాబురాజు

పెద్దాపురం: పేద ప్రజలకు ప్రభుత్వం నిర్మించి ఇస్తున్న గృహాలను దలారులు లబ్ధిదారులను మోసంచేసి లక్షలు రూపాయలు దోచుకుంటున్నారని లబ్ధిదారులను నమ్మి మోసపోవద్దని పెద్దాపురం మునిసిపల్ చైర్మన్ రాజాసూరిబాబురాజు అన్నారు.

బుధవారం మధ్యాహ్నం ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ పెద్దాపురం పట్టణంలో పేదలకు ప్రభుత్వం నిర్మిస్తున్న అపార్టుమెంట్లు మొదటివిడత నిర్మిణం పూర్తి అయి లబ్ధిదారులకు అప్పగించడానికి డిసెంబర్ 15న చర్యలు చేపట్టామని అన్నారు. లబ్ధిదారుల పెద్దాపురం పట్టణంనలోనే ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు కలిగిఉన్నవారికి మాత్రమే ఇళ్ళు కేటాయించబడతాయని అన్నారు. అయితే కొంతమంది స్థానికులను మోసంచేసి లక్షలు దోచుకుంటున్నారని అట్టివారిని నమ్మవద్దని తక్షణం పురపాలక సంఘం కమీషనర్‌కి, పోలీసులకు ఫిర్యాదుచేయ్యాలని కోరారు. అర్హతగల ప్రతి లబ్ధిదారుడికి గృహం ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో విజ్జపు రాజశేఖర్, కె. రాజు తదితరులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ డే సందర్భంగా ఆర్‌సిఎం స్కూల్‌లో పిల్లలకు ఆటల పోటీలు



విశాఖపట్నం: బుధవారం చిల్డ్రన్ డే మరియు జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా 27వ వార్డులో గల జివిఎంసి వారి ఆర్‌సిఎం స్కూల్‌లో పిల్లలకు ఆటల పోటీలు, క్విజ్, వ్యాసరచన, కబడ్డీ, ఖోఖో, పరుగు పందెం నిర్వహించడం జరిగింది. వీరికి ఎన్‌రిచ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిలక్ పట్నాయక్ మాట్లాడుతూ ప్రతియేడాది నవంబర్ 14వ తేదీన చిల్డ్రన్స్ డే నిర్వహించడం జరుగుతుందని, పిల్లలు ఆడుకునేందుకు పాఠశాలలో ఎక్కువ సమయం కేటాయించాలని కోరారు. ముఖ్య అతిధులు మేడా మస్తాన్ రెడ్డి, వానపల్లి రవికుమార్ విచ్చేసి పిల్లల కు మిఠాయిలు పంచారు. ఇందులో స్కూల్ ప్రధానోపాధ్యాయులు హెచ్ ప్రభాకర్, సుశీల, సుజాత, కె. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక నెంబర్లు కావాలసినవారికి శుభవార్త

విశాఖపట్నం: ప్రత్యేక నెంబర్లు కొరకు ఎదురు చూసే వారికి శుభవార్త ఇప్పటి వరకు వాహనానికి కావలసిన నెంబరు రిజర్వేషన్ చేసుకొనుటకు ఆఫ్‌లైనులో 1000 నెంబర్లు వరకు లిమిట్ అనేది ఉండేది కాని ఇప్పుడు రవాణాశాఖ దానిని 10000 నెంబర్లు వరకు రిజర్వేషన్ చేసుకొనే వెసలుబాటు కల్పించింది. కాబట్టి ఆఫ్ లైను తాత్కాలిక రిజిస్ట్రేషన్లు కలిగి ఉన్నవారందరూ ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు తెలియజేయడమైనది. విశాఖపట్నం ఎపి31ఇసి 0001 నుండి 3910 వరకు, అనకాపల్లి ఎపి31ఇఎల్ 0520 నుండి 9999 వరకు, గాజువాక ఎపి31డికె 5924 నుండి 9999 వరకు సీరిసులు అందుబాటులో ఉన్నవి. ఈ యొక్క అవకాశం విశాఖపట్నం, గాజువాక, అనకాపల్లి కార్యాలయాలలో వాహనం పర్మినెంట్ రిజిస్ట్రేషను కొరకు సంప్రదించవచ్చునని తెలియజేయడమైనది. ఈ అవకాశం ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే వెసలుబాటు కల్పించడమైనది. 30వ తేదీ దాటినతరువాత ఆఫ్‌లైనులో తాత్కాలిక రిజిస్ట్రేషన్లు చేయించుకొని పర్మినెంట్ రిజిస్ట్రేషను చేయించుకోకుండా ఉన్న వాహనాలకు ఇకపై పర్మినెంట్ రిజిస్ట్రేషను చేయబడవు మరియు అటువంటి వాహనాలు రోడ్డు మీద తిరుగుతూ దొరికిన యెడలా వాటిని సీజు చేసి వేలం వేయబడునని పత్రికా ముఖంగా తెలియజేయడమైనది. దీనికి వాహన కొనుగోలుదారులందరూ గమనించవలసిందిగా విశాఖ పట్నం ఉప రవాణా కమీషనర్ వారు కోరుడమైనది.

# వివేకానందలో బాలల దినోత్సవం



విశాఖపట్నం : స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రానికి విద్యార్థులతో పూలమాలను అలంకరింపచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అని, నెహ్రూ 20వ శతాబ్దపు ఉత్తమ రాజకీయవేత్తగా ప్రపంచ దేశాల చరిత్ర గమనాన్ని అంచనా వేయగల దూరదృష్టి ఉన్న ప్రపంచ నేతల్లో అగ్రగన్యుడని, భారత ప్రధానిగా ఆయన అన్ని దేశాల్లోను అనేక పర్యాయాలు పర్యటించి భారత దేశానికి గొప్ప స్థానం కల్పించారని, ముఖ్యంగా రష్య, అమెరికా పట్ల ఖచ్చితమైన తన అభిప్రాయాన్ని నిష్పక్షపాతంగా, ధైర్యంగా, హేతు బద్ధంగా ప్రకటించారని అలీన విధానానికి అంకురార్పన చేసి కొత్త విదేశాంగ విధానాన్ని రూపొందించారని ఆయన డిస్కవరీ ఆఫ్ ఇండియా గ్లింప్సన్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ గ్రంథాలు రచించారని, ఆయనకు పువ్వులు అన్నా, బాలలు అన్నా ఎంతో ఇష్టమని అందుకే ఆయన జన్మదినం అయిన ఈ రోజును బాలల దినోత్సవంగా భారతదేశం అంతా జరుపుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి జిప్‌మెర్ వైద్య సేవలు

**మొదటిపేజి తరువాయి :**

ఉంటుందని అడుగగా 72 వేల మంది ఉంటారని దానికి ఆయన అనుమతులు ఇవ్వడం కుదరదని తెలిపారన్నారు. అయితే యానాంతో పాటు జిల్లా ప్రజలు 75 లక్షలు మంది ఉన్నారని వారందరికి వైద్య సేవలు కావాలని కోరానన్నారు. దీనికి ఆయన అంగీకరించి అనుమతిచ్చారని ఆయనకు యానాం ప్రజలు తరుపున రుణపడి ఉంటానన్నారు.

దీనికి అనుమతులు ఇవ్వడం చాలాచాలా సంతోషంగా ఉందన్నారు. జిప్‌మేర్ కార్యాలయానికి అనుమతులు ఇవ్వద్దని కొందరు నేరుగా ఫిర్యాదులు చేసారన్నారు. అవేమి పట్టించుకోకుండా అనుమతులు రావడం, యానాం, జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోతున్నప్పుడు యానాంకు నష్టం కలుగకుండా టూరిజం, వైద్యం, విద్యాపరంగా అభివృద్ధి చేయాలని అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ హోం మంత్రి దృష్టికి తీసుకువెళ్ళానని దానికి అంగీకరించారన్నారు. జిప్‌మేర్ కార్యాలయాన్ని 15 నెలలో 2021 జనవరి నాటికి రూ. 278 కోట్లతో అన్ని సదుపాయాలతో భవన నిర్మాణాలు, ఉద్యోగాలు, టెక్నీషియన్లు, యాంత్రసామగ్రితో పూర్తి స్థాయిలో వైద్యం అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కారెయకల్ రూ. 492 కోట్లతో జిప్‌మేర్ బ్రాంచి కార్యాలయాన్ని ఏర్పాటుచేస్తున్నామన్నారు. పుదుచ్చేరిలో 50 ఎకరాలలో జిప్‌మేర్ ఆసుపత్రి పక్కన అన్ని సదుపాయాలతో రూ. 14 వందల కోట్లుతో పనులు చేపడుతున్నామన్నారు. యానాంలో పశువుల ఆసుపత్రి అవరణలో ఎకరం స్థలంలో డాక్టర్స్, నర్సుల క్వార్టర్స్ నిర్మిస్తామన్నారు. పశువల ఆసుపత్రిని సుభద్రానగర్‌లో నిర్మిస్తామన్నారు. ఇకనుండి పేదవారు పుదుచ్చేరి వెళ్ళి వైద్యంచేయించుకునే పరిస్థితి ఉండదని యానాంలోనే అందుబాటులోకి రావడంవలన పాతవారికి, కొత్తవారకి యానాంలోనే వైద్యసేవలు అందుతాయన్నారు. ఎమర్జెన్సీ కేసులను ఇక్కడనుండే పుదుచ్చేరికి తరలిస్తామన్నారు. రూ. 12 కోట్లతో ఎకరం స్థలంలో గోపాల్‌నగర్‌లో ఆయూష్ ఆసుపత్రి నిర్మాణానికి ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయడు చేతుల మీదుగా జనవరి 6న శంకుస్థాపన చేయిస్తామన్నారు. రూ. 25 కోట్లతో నిర్మించిన లింకింగ్ ఛానల్ పనులను , రూ. 9 కోట్లతో నిర్మించిన లేజర్‌షో ఐలాండ్ భూములలో సుమారు రూ. 15 కోట్లతో నిర్మించిన వుడెన్ వాక్‌వేలను ఆయన చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి డిఐజి ఎస్ సుందరీనంద, పరిపాలనాధికారి దువులూరి సుబ్రమణ్యేశ్వరరావు, వైద్యులు డా॥ పాపా, కమీషనరం జి. గౌరీసరోజ, ఎస్‌పి నితిన్‌గోహల్, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

**యువకులు రక్తదానం**

ఓల్డేజ్‌హోం 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోషల్ మీడియా కమిటీ అధ్వర్యంలో పలువురు యువకులు రక్తదానం చేశారు. బుధవారం ఉదయం బ్లడ్ బ్యాంక్ కార్యాలయంలో చేపట్టిన ఈ శిబిరాన్ని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పుదుచ్చేరి డిఐజి సుందరినంద, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావులు పాల్గొని, అనంతరం సుందరినంద ఓల్డేజ్ హోంలో వృద్ధులను, చిన్నారులను కలిసి వారికి చేస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఐజి ఓల్డేజ్ హోంలో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతోను డిఐజి చర్చించారు.

అక్కడనుండి సావిత్రి నగర్‌లోని రూ. 80 లక్షలతో నిర్మించిన కోస్టల్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించారు. యానాం టవర్ ఆవరణంలో రూ. 6 కోట్ల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి మల్లాడి డిఐజి సుందరినంద శంకుస్థాపనచేశారు. అనంతరం చిల్డ్రన్ ఆడిటోరియంలోని ఏర్పాటుచేసిన చిల్డ్రన్ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చదరంగ పోటీలను ప్రారంభించారు. వివిధ కళాశాలలకు చెందిన క్రీడాకారులు చేపట్టిన ర్యాలీని ప్రారంభించారు.

**ఘనంగా ఓల్డేజ్ హోం వార్షికోత్సవం**

యానాం ఓల్డేజ్ హోం 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడామైదానంలో ఓల్డేజ్ హోం కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వేడుకలలో తొలిత ఓల్డేంజ్‌హోంకు అన్ని రకాలుగా సహకారించి సేవలు అందించిన దాతలకు సుమారు 500 మందిని వ్యవస్థాపక అధ్యక్షులు మల్లాడి క్రిష్ణారావు దుశ్శాలువ, మెమోంటాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఓల్డేజ్‌హోంపై రూపొందించిన డాక్యుమెంటరీ మానవత్వంపై తీసిన అంశం సభికులను విశేషంగా ఆకట్టుకుంది, స్థానిక కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సభకు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో టివి 9 సిఇవో వి. రవిప్రకాష్, జి టివి సిఇవో అమిత్‌గోయింక, కేంద్ర హోంశాఖ కార్యదర్శి మనోజ్ కుమార్ ఫరిదా, పుదుచ్చేరి డిఐజి ఎస్ సుందరీ నంద, జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు సిఇ ఐ రాణీ కుముదిని, బిసి ఫెడరేషన్ అధ్యక్షులు జస్టిస్ వి. ఈశ్వరయ్య, సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి. లక్ష్మీనారాయణ, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, పుదుచ్చేరి అసిస్టెంట్ కలెక్టర్ సి. ప్రవీమల్ అభిషేక్, రాజమండ్రి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. ముత్యాలనాయుడు, పిఎస్ఎన్ మూర్తి, రైల్వే అడిషనల్ ఎస్పీ ఎం సత్తిబాబు, పుదుచ్చేరి జిప్‌మేర్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. వివేకనందం, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజ, ఎస్‌పి. నితిన్ గోహల్, తదితరులు పాల్గొని ఓల్డేజ్ హోం యొక్క సేవాలను, విశిష్టతను కొనియాడారు. ఈ సభానంతరం జి టివి కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఊర్రూతులూగించాయి. దీంతో సభా ప్రాంగణం జనసందోహంతో నిండిపోయి పండగ వాతావరణ తలపించింది.

## భీమిలిలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

భీమునిపట్నం : స్థానిక గ్రంథాలయం లో 51వ గ్రంథాలయ వారోత్సవం ఘణంగా ప్రారంభం మయ్యాయి ఈ సందర్భంగా ముఖ్య అతిది గా విచ్చేసిన జోనల్ కమీషనర్ పి.దుర్గా ప్రసాద్, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ మాట్లాడుతూ ఈ రోజు నెహ్రూ జయంతి అని దీనిని బాలల దినోత్సవం గా జరుపుకుంటారని తెలిపారు. నెహ్రూ కు పిల్లలంటే చాలా ఇష్టమని అన్నారు. గ్రంథాలయాలు భావితరాలకు పునాది రాళ్ళు గా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గంటానూకరాజు మాట్లాడుతూ పిల్లలు గా ఉండేస్థాయిలోనే మంచి నిర్ణయాలు తీసుకోవాల ని .కాని నేటి బాలలు సెల్ ఎక్కువగా వాడటం వలన మానాసికమైన వత్తిడికి గురికావడంతో పాటు అనారోగ్య పాలవుతున్నారని అలాగే చదువు మీద శ్రద్ధ చూప కుండా మానసిక వత్తిడి కి లోనవు తున్నారని, విద్యార్దులు గ్రంథాలయమును వినియోగించే విదంగా ఉపాద్యాయులు ప్రోత్సహించాలని అన్నారు. భీమిలి మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్దులు గ్రంథాలయంను ఉపయోగించడం వలన సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని కావున ప్రతీ ఒక్కరు గ్రందాలయమును సందర్శించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయం అదికారి బి.వి.ఎస్.అప్పారావు మాట్లాడుతూ ప్రస్తుతం వున్న గ్రంథాలయం సరిపోవడం లేదనీ పైన అంతస్తు కడితే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృష్ణారావు, విశ్రాంత తెలుగు పండిట్ వి.నాగమణి టీడీపీ నాయకులు పెంటపల్లి.యోగీశ్వర్రావు,కాసరపు నాగరాజు, మారోజు. సంజీవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప దార్శనికుడు జవహర్ లాల్ నెహ్రూ

### మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాసరావు



విశాఖపట్నం: గొప్ప దార్శనీకుడు జవహర్ లాల్ నెహ్రూ అని మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బుధవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, బీచ్ రోడ్డులో ఆయన విగ్రహానికి పీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు. దేశ ప్రధానిగా భారత దేశ ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలనే కాంక్షతో పంచవర్ష ప్రణాళికలు రూపొందించి తద్వారా భారతదేశ అభివృద్ధికి బాటలు పరిచిన గొప్ప దార్శనీకుడు జవహర్‌లాల్ నెహ్రూ అని అన్నారు. అటువంటి మహనీయుడి జయంతి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. నగర అధ్యక్షుడు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నెహ్రూను ఆదర్శకంగా తీసుకుని ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని చెప్పారు.

కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడా రమణకుమారి, కాంగ్రెస్ నాయకులు ఎం సత్యనారాయణరాజు, కంటుమచ్చు తాతారావు, బమ్మిడి గంగాధర్, జగ్గుపల్లి అప్పలరాజు, గుత్తుల శ్రీనివాస్, కర్రి రామారెడ్డి, పర్వీన్‌ఖాన్, మళ్ల ఈశ్వరరావు, తమ్మినాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.



*శ్రీ వేంకట గౌరి శంకర గ్రంథాలయం వేంకటేశ్వర మెట్ట గౌరీ లీలా మహోత్సవం సందర్భంగా దీక్షాధారులకు నిత్యాన్నదానం నిమిత్తం ఏర్పాటు చేసిన అన్నదానానికి (నారాయణ సేవకు) 50 బస్తాల బియ్యాన్ని వితరణ గావిస్తున్నకళా ఆసుపత్రి అధినేత, విశాఖ దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వేగి వెంకట అప్పారావు, 28వ వార్డు అధ్యక్షుడు రంది గోపాలకృష్ణ, బొడ్డేటి ప్రసాద్, పచ్చిరపల్లి రాము, నారాయణ రెడ్డి, బీశెట్టి రాజు మరియు భక్తులు పాల్గొన్నారు.*



*దక్షిణ నియోజకవర్గం 24వ వార్డు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మారోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువకులు, స్థానిక ప్రజలు సుమారు 100 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ దక్షిణ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి పార్టీ కండువా వేసి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పి. బాబ్జి, కొసాన రామచంద్రరావు, కోరుకొండ వరహాల రావు, బి. రాము, పి. ప్రసాద్, సత్యనారాయణ, సంజీవి, చేబోలు సన్నిబాబు, నవీన్, గంగాధర్, పొన్నాడ కృష్ణ, ప్రసాద్, వల్లి శ్రీను, నర్సింగ్, పాటోజు రవి, గురజాపు రవి, రాజాబత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.*

## రుషికొండ హైస్కూల్ లో ఘనంగా బాలల ధినోత్సవం



సాగర్‌నగర్ : రుషికొండ 6వ వార్డు వాడపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా ఏర్పాటు చేసిన బాలల ధినోత్సవానికి ముఖ్యఅతిధిగా స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి గారి మనవడు ఎమ్.శ్రీభరత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లడుతూ నేటి బాలలే రేపటి దేశనాయకులుగా ఎదగాలని విద్యార్థులు విలువలతో కూడిన విద్యాను అభ్యసించాలని సూచించారు. విద్యార్థులకు ప్రస్తుత మారుతున్న పరిస్థితిల బట్టి భవిష్యత్‌కు ఉపయోగపడేలా అధునాతన టెక్నాలజీతో కూడిన విద్యను బోధించాలని ఉపాద్యాయలను కోరారు.విజ్ఞానంతో కూడిన విద్యతో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి సామాజిక కార్యక్రమాలపై అవగాహనా కల్పించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సహయ, సహకారాల విద్యార్ధులకు సక్రమంగా అందేలా చూడాలని కోరారు.విద్యార్ధులతో కలిసి మొక్కలను స్కూల్ అవరణంలో నాటి విద్యార్ధులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయలు, స్థానిక నేతలు రమేష్, వీర్రాజు విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.



## పరవాడలో వైసిపి కార్యకర్తల సమావేశం

### ముఖ్యఅతిథిగాఅదీప్ రాజ్ హాజరు



పరవాడ:పరవాడ మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశంబుధ వారము పరవాడ వైసిపికార్యలయంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగావైసిపి పెందుర్తి ఇనచార్జి అన్నంరెడ్డిఅదీప్ రాజ్ హజరైన్నారు. అనంతరము అయన మాట్లాడుతున్న పెందుర్తి నియోజకవర్గంలో వైసిపి బలోపేతముచేయాలని అన్నారు. రాష్టసిఇసి సభ్యులు పైలశ్రీనువా సురావు మాట్లడుతూ రానున్న రోజుల్లో పెందుర్తి నియోజకవర్గంలో అదీప్ రాజ్ అద్వర్యంలో పాదయాత్ర జరుగుతుందని ఈపాదయాత్రకు నాయకులు,కార్యకర్తలు విధిగాహజరుకావాలని అయనకోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు,ఆర్.ఇ. సి.ఎస్ మాజీ ఛైర్మన్ చల్లా కనకారావు, ఎంపీటీసీ సభ్యులు కె.సీతారామయ్య,బొద్దపు చిన్నారావు, బొండా కనకారావు, పెదిసెట్టి శేఖర్, వెన్నెల సన్యాసిరావు, జూనియర్ అప్పలనాయుడు, దాట్ల గణేశ్ రాజు,గోవింద్,శ్రీను,మసేను,చేపల మసేను, ముత్యాలరావు, స్పీడ్ మసేను,సాలాపు అప్పారావు, బండారు రాజశేఖర్, హరీష్, నరేష్, జీ.వి.ఎం.సి వార్డు అధ్యక్షులు పూర్ణానంద శర్మ,ఎల్.బి.నాయుడు,మాజీ సర్పంచ్ సాంబ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ డే సందర్భంగా సీఎంఆర్ సెంట్రల్‌లో

# కిడ్స్ ఫ్యాషన్ షో

విశాఖ సిటీః నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా ఎంవిఆర్ షాపింగ్ మాల్‌లో 8 నుండి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 9వ తేదీన అడిషన్స్ జరిగాయి. ఈ కార్యక్రమానికి 150 మందికి పైగా పిల్లలు వివిధ రకాల వస్త్రధారణతో హాజరుకాగా 26 మంది పిల్లలు సెలెక్ట్ అవ్వడం జరిగింది. కిడ్స్ ఫ్యాషన్స్ షో ఫైనల్స్ నవంబర్ 14న సీఎంఆర్ సెంట్రల్, మద్దిలపాలెం నందు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంవిఆర్ డైరెక్టర్ మిస్ రాజేశ్వరి,







న్యూట్రిషనిస్ట్ నందిని మరియు చైర్‌పర్సన్ పూనం షా శ్రీనాధ్ హాజరై విజేతలను ఎంపిక చేయడం జరిగింది.

మొదటి బహుమతి విజేతః ఆయాంషికి రూ. 10,000/-లు, రెండవ బహుమతి విజేతగా షాబినా రూ. 7,500/-లు, మూడవ బహుమతి విజేతగా శ్రీ సాయి నిఖిల్‌కు రూ. 5,000/-లు అందజేయడం జరిగింది. మిగతా పార్టిసిపెంట్స్ అందరికీ సర్టిఫికేట్‌తో పాటు బహుమతులు అందజేయడం జరిగిందని యాజమాన్యం తెలియజేసింది.

## హైందవ సాంప్రదాయంలో
# మాలాధారణ విశిష్టమైనది

- డా. బొగ్గుశ్రీను ప్రజాజీవితంలో రాణించాలి
- నాకు అత్యంత ప్రియ శిష్యుడు బొగ్గు శ్రీను ..

**అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానాన్ని ప్రారంభించిన విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి**



విశాఖపట్నం: హైందవ సాంప్రదాయంలో హిందూ మత, జాతి పరిరక్షణలో అయ్యప్ప స్వామి మాలాధారణ గొప్ప విశిష్టమైనదని, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి అభిభాషించారు. స్థానిక జీవీఎంసీ 37వ వార్డు జై భారత్‌నగర్, బర్మా క్యాంప్, నూకాంబిక గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంఘ సేవకుడు, జై భారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు డాక్టర్ బొగ్గు శ్రీను ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారులకు నిత్యాన్నదాన కార్యక్రమానికి మహాస్వామి వారు ముఖ్యతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ముందుగా పీఠంలో ఉన్న అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా శ్రీచరణులు మాట్లాడుతూ సంఘ సేవకుడైన బొగ్గు శ్రీను నాకు అత్యంత ప్రియతమ శిష్యుడని, తమ సాన్నిధ్యంలో కొన్ని సంవత్సరాల పాటు సేవచేశాడని అన్నారు .హైందవ సాంప్రదాయంలో హిందూ పరిరక్షణ సమితిలో అయ్యప్పస్వామి మాలాధారణ గొప్ప విశిష్టమైనదని, 41 రోజుల మాలాధరణ వేసి పడి పూజలు చేసి అయ్యప్ప స్వాములు ఎంతో కృషితో ఈ దీక్ష చేస్తారన్నారు. అటువంటి క్షేత్రమైన కేరళలో అయ్యప్పస్వామి మాలాధారణ కానీ. పూజా విషయములో గాని కొన్ని రాజకీయ శక్తులు భ్రష్టు పట్టిస్తున్నాయన్నారు. ఈ మేరకు అన్నప్రసాద దానం ఆరోగ్య వరప్రసాదం అని, ప్రాణదాన పథకం, గో సంరక్షణ పథకం, వేద పరిరక్షణ పథకం, బాలమందిరం ట్రస్టు, స్విమ్స్ వంటి పలు పథకాలను అంచెలంచెలుగా పలు దేవాలయాలు ప్రారంభించాయన్నారు. సంఘ సేవకుడైన బొగ్గుశ్రీను ఈ మేరకు భక్తులు, ప్రజలు స్వచ్ఛందంగా ఆకలి, దాహార్తి తీర్చేందుకు ముందుకు వస్తున్నారన్నారు .

భారతదేశ సనాతన సాంప్రదాయాల్లో భాగంగా జగద్గురు ఆదిశంకరాచార్యతో, శ్రీచరణ ఆశీస్సులతో హైందవ ధర్మ పరిరక్షణ కొరకు తన శక్తిమేర కృషి చేస్తున్నట్టు ఈ సందర్భంగా జైభారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు, సంఘ సేవకుడు డాక్టర్ బొగ్గు శ్రీను తెలియజేశారు. ప్రతి ఏటా విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఆశీస్సులతో అయ్యప్పస్వామి దీక్షాధారుల నిత్యాన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తామన్నారు .అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా స్వామి వారి ఆశీస్సులతో 21 రోజుల పాటు నిర్విరామంగా ఈ మహా నిత్య అన్నదాన కార్యక్రమం స్వామివారి చేతుల మీదుగా ప్రారంభమవడం ఆనందదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి కిరణ్ కుమార్ బాల స్వామి, పోలాకి ఈశ్వరరావు (చిన్నా) కె . మురళీకృష్ణ ,శివ అప్పారావు , వెంకటేశ్వరరావు (చిన్ని) దీనబంధు, విజయవాడ శ్రీను, పరమేశ్వరి బాబు, పుక్కళ్ళ ప్రసాద్ మరియు బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు , అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



## కస్టమర్లకు లాభదాయకమైన
# ఆఫర్లే సెల్‌పాయింట్ ప్రత్యేకత

- 19వ వార్షికోత్సవ ఆఫర్లను ప్రకటించిన సెల్‌పాయింట్
- వినియోగదారులనుండి స్పందన అనూహ్యం
- వినియోగదారులకు సదా కృతజ్ఞతలు
- సెల్‌పాయింట్ యండీ మోహన్ ప్రసాద్ పాండే



డాబాగార్డెన్స్ : సెల్‌ఫోన్ వినియోగదారులకు నిబద్ధత కలిగిన లాభదాయకమైన ఆఫర్లను ప్రకటించడమే సెల్‌పాయింట్ యొక్క విజయరహస్యమని సెల్‌పాయింట్ యండీ మోహన్ ప్రసాద్ పాండే తెలియజేశారు. బుధవారం విశాఖ డాబాగార్డెన్స్‌లో ఉన్న సెల్‌పాయింట్ కార్యాలయంలో 19వ వార్షికోత్సవం సందర్భంగా వినియోగదారులకు లక్కీడిప్ ద్వారా

బహుమతులను ప్రకటించారు. రాష్ట్రం మొత్తంలో ఉన్న 94 సెల్‌పాయింట్ షోరూంలలో వినియోగదారుల కూపన్లను దశల వారీగా డ్రాల ద్వారా లక్కీ కస్టమర్లను ప్రకటిస్తూ చివరి రోజు డ్రాలో 20మంది విజేతలకు ఒక్కొక్కరికి 10 గ్రాముల చొప్పున బంగారు నాణేలను ఇస్తున్నట్లు ప్రకటించారు. మరో 80 మందికి గృహోపకరణాలను ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో సెల్‌పాయింట్ అధినేత మోహన్ ప్రసాద్ పాండే మాట్లాడుతూ విశాఖ వేదికగా 2001 సం..లో. ఒక షోరూంతో తమ వ్యాపారం మొదలుపెట్టి ప్రజల ఆదరాభిమానాలతో గత 19 సంవత్సరాల నుండి మొబైల్ సేల్స్ రంగంలో వినూత్న రీతిలో వినియోగదారులకు ఉత్తమ సేవలందిస్తూ నేటికి రాష్ట్రం మొత్తంలో 94 షోరూంలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ప్రతీ సంవత్సరం వార్షికోత్సవానికి ఎన్నో రకాల ఆఫర్లను ప్రకటిస్తున్నామని సంవత్సర సంవత్సరానికి ఆఫర్లలో కొత్తదనం చూపిస్తూ వినియోగదారునికి లాభదాయకమైన మార్గాన్ని చూపటమే మా విజయానికి ముఖ్య కారణమన్నారు. మొబైల్ మార్కెట్‌లో 50 శాతం ఎక్కువగా సెల్‌పాయింట్ కస్టమర్లే ఉండడం గమనార్హమని అన్నారు. తమ షోరూంలలో వినియోగదారులకు కావలసిన అన్ని రకాల మోడల్స్, కలర్స్, నూతన వెర్షన్స్, అధిక సంఖ్యలో స్టాక్, సర్వీసింగ్‌లో బెస్ట్ సర్వీసింగ్ ఇవ్వడం మా ప్రత్యేకత అని ఆయన అన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న క్రిస్మస్, రంజాన్, న్యూఇయర్, సంక్రాంతి పండగ దినాలలో మరిన్ని ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులకు అందించనున్నట్లు మోహన్ ప్రసాద్ పాండే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెల్‌పాయింట్ సేల్స్ మేనేజర్ వెంకటేశ్వరరావు, సేల్స్ హెడ్ గోవింద్ మరియు సెల్‌పాయింట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబరు 1నుంచి టి10
# ఎంవీవీ ఛాంపియన్స్ లీగ్

- విశాఖ పార్లమెంట్ పరిధిలో నిర్వహణ
- ప్రవేశ రుసుం ఉచితం
- ఈ నెల 15 నుంచి 22వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి!
- వైసీపీ విశాఖ నగర అధ్యక్షుడు మళ్ళ విజయ్ ప్రసాద్ వెల్లడి



విశాఖపట్నం : డిసెంబరు 1వ తేదీ నుంచి ఎంవీపీ ఛాంపియన్స్ లీగ్ క్రికెట్ టోర్నీని నిర్వహించనున్నట్లు వైసీపీ విశాఖ నగర అధ్యక్షుడు మళ్ళ విజయ్ ప్రసాద్ తెలిపారు. మద్దిలపాలెంలో పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ, అధ్యక్షుడు తైనా విజయ్ కుమార్‌లతో కసి మళ్ళ టోర్నీకి సంబంధించిన ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడు నియోజకవర్గాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన మొత్తం 14 టీములు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఆడతాయన్నారు. వీటిలో విజేతలగా నిలిచిన వారికి బహుమతులు అందజేయనున్నట్లు వేల్లడిఅశీచారు. ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రెండు లక్షలు రూపాయు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు లక్ష రూపాయులు తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు యాభైవేలు రూపాయులు నాల్గవ స్థానం సాధించిన జట్టుకు పాతిక వేలు చొప్పు న నగదు బహుమతుల ను అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న జట్లకు కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు వ్లెడిరచారు. ముందుగా పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజవర్గాల్లో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ

యా నియోజకవర్గాల పరిధిలోని మైదానాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో మొదటి, ద్వితీయ స్థానాల్లో పొందిన రెండు జట్టులు నగరంలో నిర్వహించే పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటాయన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ప్రతి మ్యాచ్ 10 ఓవర్ల పరిమితి అని, హార్డ్ టెన్నిస్ బాల్‌ను ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరా వయస్సు నిండిన యువకులు ఈ టోర్నీలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఒక నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించేవారు వేరో నియోజకవర్గంలో ఆడేందుకు అనర్హులని, అదేవిధంగా వేరే టీంలో కూడా ఆడకూడదన్నారు. టోర్నీలో పాల్గొనే క్రీడాకారులకు నిర్వాహకులు అన్ని సదుపాయాలు కల్పిస్తారన్నారు. విశాఖ పార్లమెంట్ పరిధిలోని యువకులశితా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైసీపీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ యువకులను, క్రీడలని ప్రోత్సహించాలనే ఉద్ధేశ్యంతో టోర్నీని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ క్రికెట్ టోర్నీలో పాల్గొనదలచిన వారు తమ పేర్లను ఈ నె 15వ తేదీ నుంచి 22వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన వారు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు లాసన్స్ బే కానీ పోస్టాఫీసు ఎదురుగా గల ఎంవీవీ బిల్డర్స్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. టోర్నీని నిష్పక్షిపాతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు ఆధార్ కార్డు, ఓటరు ఐడీ కార్డు, వయస్సు ధృవీకరణ పత్రంతో హాజరుకావాన్నారు. ఇప్పటికే ఈ టోర్నీ నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ టోర్నీలో మంచి ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు భవిష్యత్తులో కూడా సహాయ, సహకారాలు అందజేయటం జరుగుతుందన్నారు. వైసీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు తైనాల విజయ్ కుమార్ మాట్లాడుతూ యువకులను, క్రీడలను ప్రోత్సహిండంలో వైసీపీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. టీడీపీ హయాంలో క్రీడాకారులను ప్రోత్సహించకుండా, క్రీడలను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. నియోజకవర్గాని ఒక స్టేడియం చొప్పున నిర్మిస్తామని ఎన్నికల సమంయలో చంద్రబాబు హామీ ఇచ్చారని, వాటిని విస్మరించారన్నారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి రమణమూర్తి, వైసీపీ నాయకులు ఐ.హెచ్. ఫారూఖీ, రవిరెడ్డి, పక్కి దివాకర్, జాన్‌వెస్లీ,కోయ్యా ప్రసాద రేడ్డి, కృష్ణం రాజు, ఆళ్ల శివ గణేష్, కొండా రాజీవ్ గాంధీ,శ్యాం కుమార రేడ్డి , కె.ఆర్.పాత్రుడు, గరికిన గౌరి, వాసు గౌడ్, శ్రీను, తదితర్లు పాల్గొన్నారు.

## నాలుగు నెలల గరిష్ఠానికి
# టోకు ద్రవ్యోల్బణం

దిల్లీ: కూరగాయల ధరలు తగ్గినప్పటికీ చమురు ధరలు అధికంగా ఉండటంతో అక్టోబరులో టోకు ద్రవ్యోల్బణం నాలుగు నెలల గరిష్ఠానికి చేరింది. బుధవారం విడుదల చేసిన కేంద్ర గణాంకాల ప్రకారం.. గత నెలలో టోకు ధరల సూచీ(డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 5.28శాతంగా నమోదైంది. సెప్టెంబరు నెలలో ఇది 5.13శాతంగా ఉండగా.. గతేడాది అక్టోబరులో 3.68శాతంగా నమోదైంది. ఈ ఏడాది జూన్‌లో నమోదైన 5.68శాతం తర్వాత మళ్లీ గత నెలలోనే టోకు ద్రవ్యోల్బణం గరిష్ఠానికి చేరింది. అక్టోబరు నెలలో ఆహార పదార్థాల ధరల్లో తగ్గుదల 0.21శాతం నుంచి 1.49శాతానికి చేరింది. కూరగాయాల ధరలు కూడా 18.65శాతం తగ్గాయి. అయితే సెప్టెంబరుతో పోలిస్తే ఇంధనం, విద్యుత్ ద్రవ్యో ల్బణం 16.65శాతం నుంచి 18.44శాతానికి పెరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా 19.85శాతం, 23.91 శాతం పెరిగాయి.


LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com